ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 12, డిసెంబర్ 2023 16 పేజీలు

## కమనీయంగా గోదావరి నదికి కర్పూర హారతి



2వ పేజీలో...

2 లో..



## బిఆర్ఎస్ పాలనలో 77 ఏళ్ళ ఆర్థిక

# వెనుకబాటులో రాష్ట్రం

### రాష్ట్రంలోని 'ప్రజా ప్రభుత్వం'లో ప్రజలే పాలకులు

### నాటి నేటి ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రం విడుదల చేస్తాం

### 14 నుంచి శాసనసభ సమావేశాలు

### 'ప్రజా దర్బార్'లు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తాం

మధిర,డిసెంబర్11ప్రభాతవార్త

భారతరాజ్యాంగం ఏర్పాటుచేసుకున్న తరువాత వ్యవస్థీకృతమైన సమాజాన్ని బిఆర్ఎస్ప్రభుత్వం నిర్వీర్యం చేసి డెబ్బైఏళ్ళ కింద ఉన్న ఆర్థిక అసమానతలు కలిగిన ఫ్యూడల్ సమాజాన్ని నిర్మించిందని రాష్ట్ర డిప్యూటీ సిఎం,ఆర్థిక, విద్యుత్శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిరలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్ళు,నిధులు,నియామకాలు, ఆత్మగౌరవం కోసం పోరాడి రాష్ట్రాన్ని ఏర్పాటుచేసుకున్నామని, పదేళ్ళ బిఆర్ఎస్ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకపోగా ఉన్న స్వేచ్ఛను కూడా హరించిందని అన్నారు. అలాగే వనరుల దుర్వినియోగం,పాలన అస్తవ్యస్థం, సంపదదోపిడికి




## సుమారు 1.5 కోట్ల విలువ గల

# గంజాయి పట్టివేత

### గంజాయి రవాణాకు అడ్డాగా మారిన భద్రాద్రి

### దొరికితే దొంగ .. దొరకకపోతే దొర అన్నట్లుగా గంజాయి స్మగ్లర్ల చెలామణి



భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం గంజాయి స్మగ్లర్లలకు అడ్డాగా మారి కాసుల వర్షం కురిపిస్తుంది. అధికారులు ఎన్ని రకాలుగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా అక్రమ రవాణా ఆగడం లేదు. పక్కా సమాచారం ఉంటే తప్ప పోలీసులు నిఘా పెట్టి గంజాయి అక్రమ రవాణాను అడ్డుకుంటున్నారే తప్ప బాధ్యతాయుతంగా గంజాయి అక్రమ రవాణాను అరికట్టడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగానే సోమవారం పోలీసు అధికారుల

2 లో..



## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

కొత్తగూడెం, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. ఓటరు ధృవీకరణ, ఓటరు జాబితా తయారీ లాంటి పలు అంశాలపై ఆయన సోమవారం జిల్లా కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ల నమోదుకు 2024 జనవరి 1వ తేదీన ప్రమాణికంగా తీసుకొని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఓటరు జాబితా సవరణ 2024కు ముందు పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాల పునర్వవస్థీకరణ చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటర్లు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు, ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు.

2లో...



8వ పేజీలో...

## ప్రజాదర్బార్‌కు వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల



2వ పేజీలో...

## తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనం ఉత్సవాల్లో పాల్గొనండి

-తాజా, మాజీ ఎమ్మెల్యేలకు ఆహ్వానం పలికిన ఈవో రమాదేవి

## గ్రీవెన్స్ డే దరఖాస్తులకు సత్వర పరిష్కారం

### జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



9వ పేజీలో...

## కమనీయంగా గోదావరి నదికి కర్పూర హారతి

భద్రాచలం ప్రభాతవార్త :
మాస శివరాత్రి కార్తీక ఆఖరి సోమవారం డిసెంబర్ 11వ తేదీ లోక కళ్యాణం కాంక్షిస్తూ భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో పుణ్య గోదావరి నదికి భక్తిశ్రద్ధలతో ఘనంగా కర్పూర హారతి నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముందుగా గణపతి పూజ గోదావరి జలాలకు అష్టోత్తర శతనామార్చన పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, పూలు, గాజులు, చీర జాకెట్టు, పట్టు వస్త్రాలు గోదావరి మాతకు సమర్పించారు. అనంతరం ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, రైతాంగం పాడిపంటలతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో అభివృద్ధి పథం వైపు పయనించాలని కోరుతూ పంచభూతాలలో ప్రధానమైన గోదావరి నదీ జలాలకు కర్పూర హారతులు సమర్పించారు. అనంతరం గోదావరి నది మాతకు నైవేద్యం సమర్పించి ఆ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ మహత్కార్యంలో బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ శర్మ, పురోహిత ప్రముఖులు ఆర్.మావుళ్ళయ్య, ఎస్.రాజేశ్వర శర్మ ప్రతాపురం, నరసింహ చార్యులు, కాకరాల శర్మ, సుందర రామశాస్త్రి, బుక్కపట్నం రామాచార్యులు, అశోక్ కుమార్ శర్మ, ఇంగువ రామకృష్ణ శాస్త్రి, కంజర్ల విజయ్ కుమార్, బి.అచ్యుత్ రామ శర్మ, వేణుగోపాలాచార్యులు, ఆరవెల్లి శ్రీధర్, సౌమిత్రి శేషాచార్యులు, కే.రఘురాం, సిహెచ్.చంద్రశేఖర్, ఎస్.భార్గవ్, కే.జగన్, దిలీప్ కుమార్ శర్మ, కళ్యాణ్ రామ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పాలనలో డెబ్బైఏళ్ళ ఆర్థిక వెనుకబాటులో రాష్ట్రం

(మొదటి పేజీ తరువాయి..)

గురికావడం, సంస్థలు వ్యవస్థలు నిర్వీర్యం, విచ్ఛిన్నం అయ్యాయన్నారు. చారిత్రాత్మకమైన ప్రజల తీర్పు తరువాత ప్రజాప్రభుత్వం ఏర్పాటు జరిగిందని, ఈక్రమంలో దేవాలయంగా భావించే అసెంబ్లీలో ఈనెల 14నుండి శాసనసభ సమావేశాలు జరుగనున్నాయన్నారు. 2014కు ముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు, 2023కు ముందు వరకు ఉన్న ఆర్థిక పరిస్థితులపై అన్నివిభాగాలకు చెందిన వివరాలతో శ్వేతపత్రాన్ని విడుదల చేయనున్నామన్నారు. పదేళ్ళకాలంగా రాష్ట్రంలో జరిగిన కుట్రపూరిత పాలనకు చరమగీతం పాడుతున్నామన్నారు. రాష్ట్రంలో పనిచేసే ఛీఫ్‌సెక్రెటరీ,డిజిపి స్థాయి అధికారులతో మొదలుకుని గ్రామస్థాయి అధికారి వరకు ప్రజలకోసం పనిచేసేవిధంగా ప్రతివ్యవస్థ, ప్రతికార్యాలయం తనకోసమే ఉందన్న నమ్మకాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేయడమే తమప్రభుత్వం ముందున్న కర్తవ్యమన్నారు. గతప్రభుత్వం తూతూమంత్రంగా జవాబుదారి తనం లేకుండా గ్రీవెన్స్‌లను నిర్వహించిందని,ప్రజల సమస్యలపై చిన్నచూపుచూసిందన్నారు. కానితమ ప్రభుత్వం ప్రజాప్రభుత్వంగా ప్రజలకు జవాబుదారితనంతో పనిచేయను న్నామ న్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్‌లు జిల్లాకేంద్రాలతో పాటు మండలకేంద్రాలలో కొనసాగుతాయని, పారదర్శకమైన రీతిలో బాధ్యతతో జవాబుదారితనంతో సమస్యలను పరిష్కరించనున్నామన్నారు.

## సుమారు రూ.1.5 కోట్ల విలువ గల గంజాయి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి..)

పక్కా సమాచారం మేరకు ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఆదేశాలతో పట్టణ ఎస్సై విజయలక్ష్మి వాహనతనిఖీలలో భాగంగా అనుమానాస్పదంతో దేవుడి ప్రచార రథంగా తరలి వెళ్తున్న వాహనాన్ని తనిఖీ చేయగా ఒక్కసారిగా విస్మయానికి గురయ్యారు. వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే సుమారు కోటిన్నర విలువ చేసే గంజాయి బయట పడింది. సంఘటనపై వివరాలలోకి వెళితే .. గంజాయి స్మగ్లర్లు పోలీసుల కళ్ళు కప్పి అక్రమంగా గంజాయిని రవాణా చేసేందుకు కొత్త కొత్త వ్యూహాలను రూపొందిస్తున్నారు. ముగ్గురు గంజాయి స్మగ్లర్లు దేవుడి ప్రచార రథంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. హర్యానాకు చెందిన మున్నీరాం, భగత, గోవిందలు డబ్బులు జల్సాలకు అతిగా ఖర్చు చేర్చు చేసుకుని, సరిపోకపోవడం వల్ల గంజాయి వ్యాపారం చేయాలని ఆలోచన వచ్చి, వీరు బల్వాన్ అనే వ్యక్తి ప్రోద్భలంతో ఒక ఆటోని కొనుగోలు చేసి దేవుని ప్రచార రథంల తయారు చేసి భక్తుల వేషం ధరించి ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దులలోని కలిమెల పరిసర ప్రాంతాలలో బుజ్జి అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి హర్యానాలో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అవసరమైన వ్యక్తులకు అమ్ముటానికి అక్రమంగా తరలిస్తున్నారని విచారణలో తేలింది. ఈ అక్రమ రవాణాలో ముగ్గురిని పట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఇట్టి పట్టుబడిన ముగ్గురు నిందితుల వద్ద నుండి 484 కిలోల గంజాయి ఒక ఆటో, రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వీటి విలువ రూ.1.21 కోట్లుగా ఉంటుందని వెల్లడించారు. భద్రాచలం టౌన్ సీఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. ఈ సమావేశంలో సీఐ నాగరాజురెడ్డి, ఎస్సైలు మధుప్రసాద్, విజయలక్ష్మి, పి.వి.ఎన్‌రావులు పాల్గొన్నారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్(ఎన్‌ఫోర్స్మెంట్) జి.గణేష్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్(ఎన్‌ఫోర్స్మెంట్) కె.తిరుపతి సూచనలతో ఎన్‌ఫోర్స్మెంట్ సిఐ సర్వేశ్వర్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాలలో వాహన తనిఖీలు నిర్వహించగా ఎక్సైజ్ చెక్ పోస్ట్ వద్ద ఒక హోండా స్కూటీ వాహనంపై 3 కేజీల 550 గ్రాముల ఎండు గంజాయిని హైదరాబాద్‌కి చెందిన గొల్లపల్లి శివ, నవీన్ అనే ఇద్దరు వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు నుండి హైదరాబాద్‌కి రవాణా చేస్తూ పట్టుబడ్డారు.
వారిపై కేసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకుని, గంజాయిని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌కి తరలించడం జరిగిందని సీఐ సర్వేశ్వర్ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్మెంట్ ఎస్ఐ ఎన్.అనిల్, హెడ్ కానిస్టేబుల్ ఎం.ఏ.కరీం, బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, హరీష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

(మొదటి పేజీ తరువాయి..)

పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా, అడ్రస్‌ను పోలింగ్ కేంద్రాల జీఐఎస్ ద్వారా క్యాప్చరింగ్, ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జాబితా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. జనవరి 6వ తేదీ వరకు ముసాయిదా ఓటరు జాబితా విడుదలచేసి జనవరి 22 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి ఫిబ్రవరి 2వ తేదీలోగా అభ్యంతరాలను, ఓటరు క్లెయిమ్స్‌ను పూర్తిస్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8వ తేదీన తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని, అదే సమయంలో వివిధ వయసులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిదనదం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... జనవరి 1, ఏప్రిల్1, జూలై1, అక్టోబర్ 1, 2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారు తమ పేరును ఓటరుగా ముందస్తుగా నమోదు చేసుకోవచ్చని అన్నారు. అందుకు ఫారం 6 ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో ఎన్నికల తహసీల్దార్ రంగాప్రసాద్ పాల్గొన్నారు.

## మూడు మంత్రి పదవులతో జిల్లా సమగ్ర అభివృద్ధి

### - బీసీ జేఏసీ నేత డాక్టర్ ఆర్కే

ఖమ్మం, డిసెంబర్ 11, ప్రభాతవార్త :
ఖమ్మం జిల్లాకు మూడు ముఖ్యమైన మంత్రి పదవులు ఇవ్వడంతో జిల్లా సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని తెలంగాణ బీసీ జేఏసీ నేత డాక్టర్ కే రామకృష్ణ పేర్కొన్నారు. జిల్లాకు మూడు మంత్రి పదవులు కేటాయించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి బీసీ జేఏసీ తరపున కృతజ్ఞతలు తెలిమజేశారు. సోమవారం నగరంలో డాక్టర్ ఆర్కే విలేకరులతో మాట్లాడుతూ భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ, తుమ్మల నాగేశ్వరరావుకు వ్యవసాయం చేనేత శాఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డికి రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ వంటి కీలక పదవులు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. జిల్లా చరిత్రలో ఒకేసారి మూడు మంత్రి పదవులు రావడం గర్వకారణం అని, దీనితో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే సీఎం రేవంత్ రెడ్డి కు సాధ్యమన్నారు.

## తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనం ఉత్సవాల్లో పాల్గొనండి

భద్రాచలం, ప్రభాతవార్త :



ఈ నెల 22,23 తేదీలలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించనున్న తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనాలకు హాజరు కావాలని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, మాజీ శాసనసభ్యుడు పొదెం వీరయ్యలకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆహ్వానం పలికారు. సోమవారం వారి గృహాల్లో ఈవో రమాదేవి మర్యాదపూర్వకంగా కలిసి శుభాహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు శాలువా కప్పి వేదాశీర్వచనం అందజేశారు. ఈవో వెంట ఏఈవో భవాని రామకృష్ణ, ఈఈ రవీంద్రరాజులు ఉన్నారు.

## బల్దియాలో ప్రజావాణి కార్యక్రమం

### ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అదనపు కమిషనర్



పోచమ్మ మైదాన్, డిసెంబర్ 11, ప్రభాత వార్త
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారీగా.. ఇంజనీరింగ్ 09, హెల్త్అండ్ శానిటేషన్ 06, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 06, టౌన్ ప్లానింగ్ 28, హార్టీ కల్చర్ 01, మొత్తం 50గా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ కృష్ణారావు, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్టు మాధవరెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్, హెచ్ఓ రమేష్, టిపిఆర్ఓ రాజేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



పోచమ్మ మైదాన్, డిసెంబర్ 11, ప్రభాత వార్త
వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన పులుసు సమ్మయ్య అనే వ్యక్తి సోమవారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావు దంపతులు సమ్మయ్య మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కొండా దంపతుల వీరాభిమాని అయిన కొడెం శివకృష్ణ మరణించిన పులుసు సమ్మయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం శివకృష్ణ సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొడెం శివకృష్ణతో పాటు కత్తెరశాల శ్రీధర్, మెంగని నరేష్, మిట్ట నిశాంత్, శరత్ వైట్ల తదితరులు ఉన్నారు.

# పంచాయతీల్లో లక్షలాది రూపాయల బకాయిలు

## -ఎమ్మెల్యేకు మొరపెట్టికున్న పలువురు సర్పంచ్‌లు -గ్రామాల్లో పారదర్శక పాలన అందించండి

ఎమ్మెల్యే డా. రాఘమయి

సత్తుపల్లి, డిసెంబర్ 11,ప్రభాతవార్త :

గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయించుకొని లక్షలాది రూపాయల మేర బకాయిలు వున్న బిల్లులు ఇంత వరకు చెల్లించలేదని, తీరామేము ఎదురు చూశామని అట్టి బకాయిలు ఇంత వరకు చెల్లించలదని, నూతనంగా ఎ న్నికైన సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానందక్‌కు పలువురు సర్పంచ్‌లు మొర పెట్టుకున్నారు. సోమవారం సత్తుపల్లిలోని ఆమె క్యాంపు కార్యాలయంలో సర్పంచ్‌లు మరియు గ్రామ కార్యదర్శులతో ప్రప్రథమంగా సామావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో బేతిపల్లి సర్పంచ్ పాకాలపాటి శ్రీనివాసరావు,రేజర్ల సర్పంచ్ జక్కుల ప్రభాకర్ , కిష్టారం సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాలలో కావాల్సి నటువంటి వివిధ రకాల అభివృద్ధి పనులు సర్పంచ్‌లచే పనులు చేయించారే తప్ప వాటికి సంబంధించి బిల్లులు చెల్లించడంలో జాప్యం చేసి చివరకు ప్రభుత్వం మారేంత వరకు ఒక్క బిల్లు కూడా చెల్లించలేదని వారు ఎమ్మెల్యే డా. రాఘమయి ముందు వాపోయారు. పంచాయతీల్లో పల్లె ప్రకృతివనం, వైకుంఠదామాలు, విద్యుత్ టాక్స్‌లు, రైతు వేదికలు,పంచాయతీల వర్కర్లకు చెల్లించాల్సి న జీతాలు తదితర ఎన్నో లక్షలాది రూపాయలు ఒక్కొక్క పంపచాయతీకి రూ. 15



లక్షల నుండి రూ. 25 లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉందని, మేమంతా అప్పుల్లో కూరుకు పోయామని మీరైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రావాల్సి న బకాయిలు చెల్లించే విధంగా సమకరించాలని ఆమెను సర్పంచ్‌లు కోరారు. గ్రామాలలోని ప్రజలకు పారదర్శక పాలన అందించాలని, ప్రజల నుండి ఏ విధమైన ఫిర్యాదులు రాకుండా సర్పంచ్‌లు, కార్యదర్శులు చూసుకోవాలని ఎమ్మెల్యే రాఘమయి కోరారు. గ్రామాలలో పలు సమస్యలతో పాటు ఫిర్యాదులు కూడా అందాయని, ప్రజల నుండి ఏ విధమైనటువంటి ఫిర్యాదులు రాకుండా మంచి పరిపాలన అందించాలని సర్పంచ్‌లకు సూచిం చారు. గ్రామాల్లో ప్రతి పంచాయతీ సె క్రటరి సర్పంచ్‌లతో కష్టపడి పని చేసి ప్రజలకు మంచి పాలన అందించాలని , ప్రతి 3 నెలలకు ఒకసారి పంచాయతీ సర్పంఛ్‌లకు, కార్యదర్శులకు సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిపైదృష్టి పెడతామని ఆమె అన్నారు. అధికారులు గ్రామాలలో నిజాయితీగా పని చేసి గ్రామస్థుల నుండి ఏ విధమైన ఫిర్యాదులు రాకుండా సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుదామని ఈ సందర్భంగా మట్టా రాఘమయి అన్నారు. గ్రామ స ర్పంచ్‌లకు రావాల్సి నటు వంటి బకాయిలు ఎవ పంచాయతీలకు ఎంత రావాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఎంపివో కృష్ణ, కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐ ఎన్‌టి యు సీ సెక్రటరి నరుకుళ్ల అప్పారావు, కిష్టారం ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజ్, కాంగ్రెస్ నాయ కులు చల్లగుళ్ల నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డితో పాటు పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## కామేపల్లి శివాలయంలో విశేష పూజలు





కామేపల్లి, డిసెంబర్ 11 (ప్రభాతవార్త):

కామేపల్లిలోని బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి (శివాలయం) దేవాలయంలో కార్తీక మాసంలో చివరి సోమవారం సందర్భంగా శివునికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.తెల్లవారుజాము నుంచే రామకృష్ణాపురం, ఊట్కూరు, కొత్తెన్‌బంజర, శ్రీరామ్‌నగర్, తాళ్ళగూడెం వివిధ గ్రామాల నుండి మహిళలు, అయ్యప్ప భక్తులు శివాలయానికి చేరుకొని దీపాలు వెలిగించారు.అనంతరం శివుని దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.దీంతో ఆలయ ప్రాంగణమంతా ఓం నమశివాయ అంటూ భగవాన్ నామస్మరణతో మారుమోగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ గొట్టుపర్తి శివాజి, అర్చకులు సాయి రామకృష్ణ, నర్సింహశర్మ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధి దుమ్ముగూడెం మండలం చింతగుప్ప గ్రామసమీపంలో అక్రమంగా దాచి ఉంచిన టేకు కలపను దుమ్ముగూడెం రేంజ్ అధికారి కనకమ్మ తన సిబ్బందితో కలిసి సోమవారం దాడి చేసి కలపను స్వాధీన పరుచుకున్నారు. చింతగుప్ప గ్రామసమీపంలో అక్రమంగా టేకు గుమ్మాలు, మంచాలు దాచి ఉంచారని సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించారు. స్వాధీన పరుచుకున్న కలప విలువ రూ.78వేలు ఉంటుందని అటవీ శాఖ అధికారులు అంచనా వేశారు. ఈ దాడుల్లో వీఆర్‌వో శోభన్‌నాయక్, ఎఫ్ఆర్‌వో ప్రసాదరావు, విజయ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్ద కమలాపురం గ్రామానికి చెందిన తుర్రం నాగేశ్వరరావు అనే యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ నెల 8వ తేదీ నుండి యువకుడు కనపడడం లేదని తల్లిదండ్రులు, స్థానిక దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. యువకుడి వయస్సు 26 సంవత్సరాలుగా ఉంటాయని ఎవరికైనా ఆచూకి తెలిస్తే 7981347865,6309892810 నెంబర్‌లకు సంప్రదించాలని కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎమ్మెల్యే మందుల సామేల్‌ని కలిసిన నాయకులు

మోత్కూర్ ప్రభాతవార్త : సోమవారం మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు



తెలియజేశారు. అనంతరం తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మందుల సామేల్‌ని కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు, టౌన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన తాటి



దమ్మపేట విజెన్సీ,డిసెంబర్ 11,ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆయన తండ్రి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తాటి రవి కుమార్ ఉన్నారు.

## అయ్యప్ప మాలధారణస్వాములకు బిక్ష

గార్ల, డిసెంబర్11 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రీధర్మశాస్త్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిష్ఠగా పూజలు నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారణ స్వాములకు స్థానిక ప్రముఖులు షబ్బీర్ చాందిని తమ వివాహ వార్షికోత్స వం సందర్భంగా బిక్ష ఏర్పాటు చేశారు. సోమవారం ఆలయంలో అర్చకులు నగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ భక్తులతో కలిసి శివుడికి మహాఅన్నపూజ నిర్వహించారు. అయ్యప్ప మాలధారణ స్వాములు పీఠంవద్ద అయ్యప్పయ్య నిష్ఠగా పూజలు, భజనలు నిర్వహించగా ఆవరణంలో స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ స్వాములు కట్టా రమేష్‌స్వామి, ఐలయ్యస్వామి, నినిస్వామి, విజయ్‌స్వామి, షబ్బీర్‌అలీ, చాందిని, ఇమ్రాన్, పాషా, అప్జల్, తదితరులున్నారు.

## నాయకులను కలిసిన రామ్ రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి



కామేపల్లి, డిసెంబర్ 11 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి సోమవారం పలువురు నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు, పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి చల్లా రంగయ్య మృతితో తల్లాడలో విషాదం

తల్లాడ, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)



తల్లాడ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు చల్లా రంగయ్య (60) సోమవారం మృతిచెందారు. గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. 1995 నుండి 2000 వరకు మండల పరిషత్ అధ్యక్షుడిగా సిపిఎం పార్టీ నుండి ఎన్నికయ్యారు. విద్యార్థి దశ నుంచే వామపక్ష భావాలు కలిగిన చల్లా రంగయ్య సిపిఎం అనుబంధ సంస్థ అయిన ఎస్ఎఫ్ఐలో పనిచేసి, వైరా జూనియర్ కళాశాలలో జరిగిన ఎన్నికల్లో చైర్మన్‌గా కూడా పనిచేశారు. రంగయ్య కళాకారుడిగా గుర్తింపు పొందడంతో పాటు అభ్యుదయ పాటలతో పాటు సిపిఎం పార్టీలో చురుకైన నాయకుడిగా పనిచేశారు. తన పాటల ద్వారా ప్రజలను రంజింపజేశారు. నమ్మిన సిద్ధాంతాల కోసం సిపిఎం పార్టీలో తుది శ్వాస విడిచే వరకు పనిచేశారు. రంగయ్యకు ఐదుగురు కుమారులు ఉన్నారు. రంగయ్య మరణంతో తల్లాడలో విషాదం నెలకొంది.




# వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తాం

భద్రాచలం (ప్రభాతవార్త):

భద్రాచలంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీతో కలిసి సోమవారం గిరిజన దర్బార్ నిర్వహించారు. గిరిజన దర్బార్‌లో యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశించారు. చర్ల మండలం కుదునూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వీరాపురం గ్రామానికి మంచినీరు సౌకర్యం కొరకు దరఖాస్తు సమర్పించారు. కరకగూడెం మండలం రాగల గ్రామమునకు కరెంటు సౌకర్యం కొరకు రేగళ్ల గ్రామవాసులు దరఖాస్తు సమర్పించారు. ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా తప్పనిసరిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సురేష్‌బాబు, డిటిఆర్ఓ ఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, డిఎస్ఓ ప్రభాకర్‌రావు, జేడీఎం హరికృష్ణ, ఉద్యాన శాఖ అధికారి అశోక్, మేనేజర్ ఆదినారాయణ, ఇతర శాఖల సిబ్బంది వరలక్ష్మి, మణి, కుమారి, విజయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రహణమొర్రికి ఉచిత స్క్రీనింగ్

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :

బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ సమగ్ర శిక్ష తెలంగాణ వారి ఆధ్వర్యంలో గ్రహణమొర్రి, పెదవి చీలిక, అంగిలి చీలిక ఉన్న వ్యాధి గ్రస్తులకు మంగళవారం కొత్తగూడెంలో ఉచిత స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు ప్లాన్ క్యూసివ్ రిసోర్స్ పర్సన్స్ రాగిని, సతీష్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ ముకుందరెడ్డి సహకారంతో కొత్తగూడెంలోని రైటర్ బస్తీలోని భవిత కేంద్రం వద్ద మంగళవారం ఉదయం 10 గంటల నుండి ఉచిత స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సంబంధిత వివరాల కోసం 9963280621 (రాగిణి), 7981104457 జి.సతీష్‌లను సంప్రదించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని గ్రహణమొర్రి ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు కొత్తపల్లి విద్యార్థి ఎంపిక

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్తపల్లి గిరిజన బాలుర వసతి గృహానికి చెందిన 9వ తరగతి విద్యార్థి నూపా అన్వేష్ రాష్ట్ర స్థాయిలో జరిగే వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఆదివారం కొత్తగూడెంలో జరిగిన అండర్ 14 జూనియర్ పాఠశాల స్థాయిలో వాలీబాల్ పోటీలో మంచి ప్రతిభను కనబరిచి ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టుకు రాష్ట్ర స్థాయిలో ఆడేందుకు ఎంపికయ్యాడు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరిగే వాలీబాల్ టోర్నమెంట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టుకు కెప్టెన్‌గా కూడా నూపా అన్వేష్ బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. రాష్ట్ర వాలీబాల్ పోటీలు మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెల 13,14,15 తేదీలలో నిర్వహిస్తారు. వాలీబాల్ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థి నూపా అన్వేష్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడకం మోతీరు సీనియర్ ఉపాధ్యాయుడు కారం సర్వేష్ దొర, డీడీ బట్ట హరికృష్ణ, పలువురు పాఠశాల సిబ్బంది అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభను కనపరచాలని విద్యార్థిని ప్రోత్సహించారు.

## రైతులు అధైర్య పడొద్దు .. ప్రభుత్వం ఆదుకుంటుంది

**-డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

చర్ల (ప్రభాతవార్త):

డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సోమవారం చర్ల మండలంలో పర్యటించి తుఫాన్ వలన నష్టపోయిన మిర్చి, పత్తి, వరి చేలను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడి నష్టం వివరాలు తెలుసుకున్నారు. రైతులు అధైర్య పడొద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, డిసిఎంఎస్ డైరెక్టర్ రవికుమార్, జడ్పీటీసీ ఇర్ప శాంత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు చీమకుర్తి వీరభద్రం, ఆవుల పుల్లారావు, ఎర్రంకి బాబ్జి, గాలి గోపి, తడికల లాలయ్య, ఎంపీటీసీ పద్మజ, ఇందల బుచ్చిబాబు, లింగాపురం సర్పంచ్ రాధ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కారంపూడి సాల్మన్ రాజు, తోటమళ్ళ వరప్రసాద్, సుందరి సురేష్, బాబీ, ఎలగొండ రాకేష్, యాలం రమేష్, ఇర్ప శ్రీను, పుగాకు సత్తిబాబు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ కెమిస్ట్ సమావేశాలకు హాజరు కానున్న సోమశేఖర్

భద్రాచలం, (ప్రభాతవార్త) :



మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్‌లో ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరిగే ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ (ఏఐఓసీడీ) ఆధ్వర్యంలో జరుగు జాతీయ కెమిస్ట్ సమావేశాలకు తొలిసారిగా భద్రాచలంకు చెందిన కెమిస్ట్ పరిమి సోమశేఖర్‌కు ఆహ్వానం అందింది. గత 23 సంవత్సరాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా పాల్వంచ భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లో 12 మండలాలకు డివిజన్ సెక్రటరీగా, డివిజన్ అధ్యక్షుడిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా పలు పదవులు అలంకరించిన సోమశేఖర్‌కు ఈ అవకాశం రావడం పట్ల డివిజన్ వ్యాప్తంగా కెమిస్ట్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పరిమి సోమశేఖర్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా తెలంగాణ టీటీసీడీఏ సభ్యులుగా కొనసాగుతున్నారు.

## తుఫానులో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తహసిల్దార్‌కు వినతిపత్రం

చర్ల (ప్రభాతవార్త):



గత నాలుగు రోజులుగా కురుస్తున్న మిచౌంగ్ తుఫాన్ వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కౌలుదారులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ చర్ల డిప్యూటీ తహసిల్దార్ భరణి బాబుకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు రైతులతో వినతి పత్రం సమర్పించారు. అనంతరం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ.. పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు వరి, మొక్కజొన్నకు రూ.25వేలు, పత్తికి 30వేలు, మిర్చికి రూ.50వేలు, కూరగాయలకు రూ.10వేలు తక్షణమే అధికారులతో సర్వేలు చేయించి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, నూతన ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేసారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు సిరిగిడి నరేష్, కనితి భాను ప్రకాష్, సమ్మక్క, కురుసం సమ్మక్క, కనకమ్మ, సపక నాగలక్ష్మి, జ్యోతి, రవణ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):



బూర్గంపహాడ్ మండలంలోని మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన అనారోగ్య బాధితుడైన కంటే కుమార్‌కు చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అదేవిధంగా నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటే కుమార్‌కి రూ.6వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా చేయూత ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. చేయూత ట్రస్ట్ ఏర్పాటుకు ముఖ్య కారణం నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలపడేందుకు విద్య, వైద్య అనే రెండు ప్రధాన రంగాలను ఎంచుకొని వారికి అండదండలు అందించి ముందుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నేస్తం ట్రస్ట్ చైర్మన్ బత్తు రామకొండ రెడ్డి, వైస్ చైర్మన్ చింత అంకిత్‌రెడ్డి, సెక్రటరీ ఇంద్ల వెంకట రాజేష్, జాయింట్ సెక్రటరీ ఆవుల శివ నాగిరెడ్డి, సభ్యులు, సొసైటీ డైరెక్టర్ బత్తుల రామ కొండారెడ్డి, పేరం రామిరెడ్డి, సంక సురేష్, డి.బాల నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు ధరఖాస్తు చేసుకోండి

భద్రాచలం (ప్రభాతవార్త):

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం వారి ఆధ్వర్యంలో భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గిరిజన నిరుద్యోగ యువతకు స్టాఫ్ సెలక్షన్ కమీషన్ జీడీ కానిస్టేబుల్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకై 2 నెలల ఉచిత ఆన్లైన్ శిక్షణ కల్పించుటకు దరఖాస్తులు స్వీకరించబడునని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. వేతనం రూ.21,700 నుండి రూ.69,100 గల ఈ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు గిరిజనులు అధిక సంఖ్యలో సాధించేలా ఐటీడీఏ ద్వారా సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు 18 సంవత్సరాలు నుండి 23 సంవత్సరాలు కలిగి ఉండాలని, మగవారు 170 సెంటిమీటర్లు ఎత్తు, ఆడవారు 157 సెంటీమీటర్లు ఎత్తు ఉండాలని, 10వ తరగతి పాస్ అయి ఉండాలని, గిరిజన అభ్యర్థులకు ఫీజు మినహాయింపు కలదని అర్హులుగా తెలిపారు. కావున గిరిజన అభ్యర్థులు వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరని, తదనంతరం వెబ్ సైట్ నందు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ కోసం ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోగలరని, శిక్షణ, స్క్రీనింగ్ టెస్ట్ తేదీలు, స్టడీ మెటీరియల్, జూమ్ యాప్ లింకు వివరాల కోసం 23వ తేదీ తరువాత వెబ్ సైట్ నందు గమనించగలరని, మరిన్ని వివరాలకు భవిత సెల్ ఐటీడీఏ భద్రాచలం 8143840906, 8106141505, 9676744742 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.

# శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివుడికి అన్నపూజ

## -కార్తిక చివరిసోమవారం పోటెత్తిన శివాలయాలు

*గార్ల, డిసెంబర్11 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో శివుడికి అన్నాభిషేకం నిర్వహించారు. కార్తికమాసోత్స వంలో భాగంగా చివరి రోజు సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. భక్తులు తెల్లవారుజామునే తలంటు స్నానాలు ఆచరించి శివుడిని దర్శించికొని పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. మండల కేంద్రంలోని తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలోని రామలింగేశ్వరస్వామికి భక్తుడు వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు 18రకాల అమృత ద్రవాలు సమర్పించగా అర్చకులు చిదంబరం స్వామి వేదమంత్రాలు వల్లిస్తు శివుడికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. శివుడికి ఇష్టమైన రోజు సోమవారం మాస శివరాత్రి సందర్భంగా శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ వేదమంత్రాలతో ఆలయావరణంలోని కోనేటిగంగా జలంతో





అభిషేకాలు నిర్వహించి స్వామివారికి, అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపుకుంకుమ, గంధం, పూలు, పండ్లు, సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలంటు స్నానం ఆచరించి మడికట్టుకుని శుచిశుభ్రతతో వండిన అన్నంను భక్తులతో కలిసి వేదమంత్రోత్స రణాలు ఉచ్చరిస్తు శివలింగానికి అద్ది విఘ్నేశ్వరుడి రూపంగా తయారు చేశారు. స్వామివారికి అమ్మవారలకు, నందివాహనానికి కన్నుల పండువగా అన్నాబిషేకం(అన్నపూజ) నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు ప్రవీణ్‌కుమార్‌శర్మ మాట్లాడుతు కార్తికమాసంలో శివపూజలో అన్నలింగార్చనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ఆవుపాల పెరుగుతో కలిపిన అన్నమును శివలింగానికి అద్ది శివుడి ఆకారం, శివలింగాలు, నంది ఆకృతులను తయారు చేసి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అన్నముతో అభిషేకించినా అధికార ప్రాప్తి, మోక్షము, దీర్ఘాయువు కలుగునని భక్తులకు వివరించారు. అర్చనానంతరం ప్రసాదముగా భక్తులు స్వీకరించి శివుడి కృపకు ప్రాప్తులైనారని తెలిపారు. సాయంత్రం అమ్మవారికి మహిళా భక్తులతో ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు సునిల్, సాయి, చింటు, సుందర్, మణికంఠ, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, శ్రావణి, అనుప్రియ, సాయి మణికంఠ, వీరబత్తిని శ్రీనివాసరావు సునిత దంపతులు, మహిళా భక్తులు, తదితరులున్నారు.




## 67వ ర్త్రాషస్థాయి అండర్ 19 అండర్ విభాగంలో గురుకుల విద్యార్థికి గోల్డ్ మెడల్

*బోనకల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త*



ఈనెల 7న నుంచి 9 వరకు హన్మకొండలో జరిగిన 67వ రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎం క్రీడల్లో అండర్ 19 విభాగంలో బోనకల్ మహాత్మా గాంధీ పూలే గురుకుల విద్యార్థి 4ఇంటూ100 రిలేలో జి.రవీందర్‌కి గోల్డ్ మెడల్ సాధించాడు. 4ఇంటూ 400 రిలేలో ఎం.సంతోష్ సిల్వర్ మెడల్ సాధించాడు. వీరికి ఆర్‌సిఓ అంజలి, కళాశాల ప్రిన్సిపాల్ సుష్మ, పిఇటి వెంకట్రావ్, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## జాతీయ స్ధాయి ఖో ఖో పోటీలకు భీమవరం పాఠశాల విద్యార్ధిని

*ఎర్రుపాలెం,డిసెంబర్ 12, ప్రభాతవార్త :*





వేమిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధి సిహెచ్ దుర్గాభవాని జాతీయ స్ధాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి సుభద్రదేవి సోమవారం పేర్కొన్నారు. ఈ విద్యార్ధి నవంబర్ నెలలో మెదక్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్ధాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరచి జాతీయ స్ధాయి పోటీలకు ఎంపికైనదన్నారు. ఈ పోటీలు ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలో బెంగుళూరు నందు 33వ జాతీయ స్ధాయి సబ్ జూనియన్ ఖో ఖో పోటీల యందు తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నది. జాతీయ స్ధాయికి ఎంపికైన ఈ విద్యార్ధినిని గ్రామ సర్పంచ్ శీల జయలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, జడ్పీటీసీ శీలం కవిత, ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, శేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, యరమల పూర్ణచందర్‌రెడ్డి, వెంకటనర్స మ్మ, బహదూర్‌ఖాన్, మల్లేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, ఉషాకిరణ్, వేమిరెడ్డి వెంకటరెడ్డిలు విద్యార్ధినిని అభినందించి జాతీయ స్ధాయిలో మంచి ప్రతిభను కనబర్చి మన పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ వ్యాయామ ఉపాధ్యాయులు గూడూరు సత్యనారాయణరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లయ్య, వెంకటేశ్వర్‌రావు, దేశ్య, సునీత, నర్సింహారావు, సత్యనారాయణ, వీరాస్వామి, సుజాత, రమాదేవి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు విద్యార్ధినిని అభినందించారు.

## బాధిత కుటుంబానికి డెత్ క్లైయిమ్ రూ. 50వేలు అందజేత



*ఎర్రుపాలెం,డిసెంబర్ 12, ప్రభాతవార్త :*

సొసైటీ అయ్యవారిగూడెం, గుంటుపల్లి, గోపవరం గ్రామంనకు చెందిన సంఘ సభ్యులైన మందడపు అప్పారావు డెట్ క్లైయిమ్ రూ. 50వేలును వారి భార్య కృష్ణకుమారికి డీసీసీబీ బ్యాంక్ అనుమోలు సాంబశివరావు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వీరభద్రం, అసిస్టెంట్ మేనేజర్ నాగలక్ష్మి, భానుప్రియ, సూపర్‌వైజర్ మహేష్, సీఈవో మోహన్‌రావు, సొసైటీ సిబ్బంది మురళి, రమణరెడ్డి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుని సేవలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని ఆలేరు



నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు.



ఆలయ అధికారులు ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి మాట్లాడారు. ఆ తర్వాత మండలంలోని సైదాపూర్ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుండి సైదాపూర్ సొంత గ్రామంలో ప్రజలను కలసి ఆత్మీయంగా మాట్లాడారు. యాదగిరిగుట్టకు చేరుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను, అభిమానులను కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చింతపల్లి ఎస్ఐను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

*చింతపల్లి ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయతీ పాలెం తండాకు చెందిన నేనావత్ సూర్య నాయక్ భూవివాదంలో స్టేషన్‌కు రప్పించి కొట్టడంతోనే మృతి చెందడానికి కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపణ చేసిన విషయం విధితమే. ఈ విషయం స్పందించిన నల్గొండ జిల్లా ఎస్పీ అపూర్వరావు స్పందించి, చింతపల్లి ఎస్సై సతీష్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. భూ వివాదంలో తలదూర్చి అత్యుత్సాహం చూపించినందుకు ఐజీపీ ఆదేశాలతో చర్యలు తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. పోలీసులు వివాదాలు, సివిల్ విషయాలలో జోక్యం చేసుకోవద్దని, ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు.

## విద్యార్ధులకు ఆరోగ్యరక్షణపై అవగాహన

*మధిర,డిసెంబర్11ప్రభాతవార్త*

వసతిగృహాలలో ఉంటూ విద్యనభ్యసించే వారితో పాటు హైస్కూల్ విద్యార్థినీ,విద్యార్ధులకు ఆరోగ్యరక్షణపై అవగాహనకార్యక్రమాన్ని వైద్యశిబిరాన్ని సోమవారం దెందుకూరు పిహెచ్‌సి వైద్యాధికారి పృధ్వీరాజ్‌నాయక్ నిర్వహించారు. డెంగ్యూ,మలేరియా, చికెన్‌గున్యా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు,ముందస్తు జాగ్రత్తచర్యలు, వైద్యసేవలు తదితర అంశాలపై వివరణ ఇచ్చారు. విద్యార్ధులను పరిక్షించి మందులను పంపిణీచేసారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మధిర,డిసెంబర్11ప్రభాతవార్త*

మధిర 132కెవి సబ్‌స్టేషన్‌లో విద్యుత్‌లైన్ల మరమ్మత్తు నిర్వహిస్తున్నందున మంగళవారం మధిర,ఎర్రుపాలెం,బోనకల్ మండలాలలో విద్యుత్‌సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎడిఇ ఎం.అనురాధ తెలిపారు. ఉ.9గం.ల నుండి మధ్యాహ్నం 2గం.లవరకు ఈఅంతరాయం ఉంటుందని ఆమె తెలిపారు.

## అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి..

**ఎంపిపి నల్లగాసు జాను యాదవ్**




**దేవరకొండ,11 డిసెంబర్,ప్రభాతవార్త :** అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళుతూ ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన అవసంర ఉందని ఎంపిపి నల్లగాసు జాను యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది.సమావేశంలో పలు శాఖలపై అధికారలు తమ నివేదికలను అందజేశారు.సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృధిపై సర్పంచులు, ఎంపిటిసిలు సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిద శాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు పేరుకుపోయాయని, అధికారులు స్పందించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని , పలుమార్లు గత సమావేశంలో అధికారుల దృష్టికి సర్పంచులు,ఎంపిటిసిలు తీసుకువచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో కరెంటు సమస్య తీవ్రంగా ఉందని అధికారులు స్పందించకపోవడంతో సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని సర్పంచులు సభాదృష్టికి తేగా సంబందిత అధికారులు పొంతనలేని సమాధానం ఇవ్వడంతో ఆవేధన వ్యక్తం చేశారు.




# పాల్వంచలో కూనంనేనికి ఘన స్వాగతం

పాల్వంచ, డిసెంబర్ 11 - (ప్రభాతవార్త): ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత సోమవారం జరిగిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజయోత్స వ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. పాల్వంచలో కూనంనేనికి పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్ వద్ద వందలాది మంది మహిళలు, యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా స్వాగతం పలికారు. పొంగులేటి, కూనంనేని, రంగారావుల



నాయకత్వం వర్ధిల్లాలని అంటూ నినాదాలు చేశారు. పూలదండలతో, శాలువాలతో కూనంనేని, రంగారావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొమర్రాజు వీజయ్, కట్టా సోమయ్య, ఇమ్మాన్యుల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్‌తో నష్టపోయిన రైతులని ఆదుకోవాలి

**-తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి**

**-న్యూడెమోక్రసీ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం**

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):



మీచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతూ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల తహసిల్దార్ తిరుమల చారికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబులు మాట్లాడుతూ.. గత వారం రోజులు కిందట కురిసిన మీచౌంగ్ తుఫాను వలన రైతులు తీవ్రస్థాయిలో నష్టపోయారని వారు అన్నారు. బతుకుదామని కౌలుకు తీసుకున్న రైతులకు కన్నీరే మిగిలిపోయిందని వాపోయారు. కౌలు రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని వారి ఈ సందర్భంగా కోరారు. వరి, మొక్కజొన్న, పత్తికి ఎకరాంకు రూ.30వేలు, మిరప కూరగాయలకు, వేరుశనగకు ఎకరాముకు రూ.50వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ మాట్లాడుతూ.. కచ్చితంగా అన్ని పంటలను భూములను సర్వే చేపిస్తామని, నష్టపరిహారం వచ్చే విధంగా పైఅధికారులకు తెలియజేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు వైఎస్ రెడ్డి, ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా, నాయకులు ముత్యాల సత్యనారాయణ, సోమ వినోద, తుక్కడ లక్ష్మణ్, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**-ఆర్టీసీ బస్సు ఫ్రీతో మహిళలు హ్యాపీ**

**-మణుగూరులో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, (ప్రభాతవార్త, డిసెంబర్ 11 :



ఆర్టీసీ బస్సు ఫ్రీతో మహిళలు హ్యాపీగా ఉన్నారని, అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకం మహాలక్ష్మిని ప్రవేశపెట్టిందని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహిళల గురించి ఎంతగానో ఆలోచించి రాష్ట్ర ముఖ్యమంత్రి మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి అమలుకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని తలపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ స్థానిక మహిళలు, విద్యార్థినీలు, ట్రాన్స్ జెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం సదవకాశం కల్పించిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటీ మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలో మహిళలు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద సంతోష్‌కుమార్, కాటిబోయిన నాగేశ్వరరావు, పీరినాకి నవీన్, ముత్తినేని సుజాత, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, పాల్గొన్నారు.

# ఐటీడీఏ ముందు జీఎస్‌పీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

భద్రాచలం(క్రైం, (ప్రభాతవార్త):




భద్రాచలం ఐటీడీఏ ముందు మూడు గ్రామపంచాయతీ ఎన్నికల జీవో నెంబర్ 45ను అమలు చేయాలని కోరుతూ అలాగే దుమ్ముగూడెం మండలం తునికి చెరువు రూట్ నుండి ఆర్లగూడెం, మారాయిగూడెం, చెరువుపల్లి రూట్‌లో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో దీక్షలను గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో అన్ని మండలాలలో 500 జనాభా గల గ్రామాలను పరిపాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి పరిపాలన కొనసాగిస్తున్నారని, భద్రాచలంలో గత 30 సంవత్సరాల నుండి ఎన్నికలు నిర్వహించకుండా పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. జీఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్ర హై కోర్టులో రిట్ పిటిషన్ వేయడం మూలంగా 2022 డిసెంబర్ 16వ తేదీన రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం భద్రాచలం గ్రామపంచవాయతీ ఎన్నికలు నిర్వహించాలని జీవో నెంబర్ 45ను విడుదల చేసిందని అన్నారు. జిల్లా అధికారుల నిర్లక్ష్యం మూలంగానే భద్రాచలం మూడు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదని విమర్శించారు. ఈ దీక్షలకు మద్దతు పలికిన వివిధ సంఘాల ప్రతినిధులు, పొలిటికల్ ఐకాశా రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ, ఆదివాసీ లాయర్ల ఫోరం వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్, తుడుందెబ్బ సీనియర్ నాయకులు యాశం రాజు, మన్య సీమ గిరిజన సంఘం సీనియర్ నాయకులు చిచ్చడి శ్రీరామ్ మూర్తి, కొర్స చిట్టిబాబు దొర, కుంజా దుర్గ, కల్లూరి రాజమ్మ, పాయం సన్యాసి, సున్నం సుబ్బయ్య, పాయం కామేష్, ఇర్ప మల్లూరు, బుర్ర రాజు, కురుసం భద్రయ్య, కురుశం లక్ష్మయ్య, జంపన్న, విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ ఇర్పా ప్రకాష్ దీక్షలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి సహాయం

అశ్వాపురం, (ప్రభాతవార్త, డిసెంబర్ 11 :

మండలంలోని తురుమల గూడెం గ్రామానికి చెందిన యువకులు షేర్‌ఈజ్‌హోప్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఊకె రాజులు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు షేర్‌ఈజ్‌హోప్ సభ్యులు క్వింటా బియ్యం సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బాదావత్ నరేష్, జక్కుల అన్వేష్, భూక్య వంశీ, జర్పుల నరేష్, ఎండీ జిలానీ పాషా, తేజావత్ శంకర్, బానోతు విజయ్, బాదావత్ రమేష్, బానోతు శివ తదితరులు పాల్గొన్నారు.



# అహర్నిషలు పోరాటాలు

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసి**

**బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

మణుగూరు, (ప్రభాతవార్త, డిసెంబర్ 11 :



సింగరేణి కార్మికుల పక్షాన వారి హక్కుల కోసం ఏఐటీయూసీ అహర్నిషలు పోరాటాలు చేస్తుందని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన సోమవారం ఏరియాలోని పీకే ఓసీ-4 నందు జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని కోరారు. గత ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంట్‌తో కార్మికులను మభ్యపెట్టి బీఆర్ఎస్ ప్రభుత్వం అండతో టీబీజీకేఎస్ గెలిచిందని, ఆతర్వాత కార్మికుల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ఈ సమావేశంలో రాంనర్సయ్య, పుల్లారావు, నాగరాజు, శ్రీనివాసరావు, సురేందర్, సుభాని, రవి, శ్రీనివాస్, పాపారావు, గణపతి, భీంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వలసఆదివాసీ గ్రామానికి విద్యుత్‌సౌకర్యం కల్పించండి

**ప్రజా దర్బార్‌లో వినతి అందజేత**

కరకగూడెం,(ప్రభాతవార్త):

కరకగూడెం మండలం రేగళ్ల పంచాయితీ పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన మాదన్నగూడెం గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని సిపియం పార్టీ మండల కార్యదర్శి కొమరం కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతే కాకుండా సోమవారం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌లో మాదన్నగూడెం గ్రామస్తులతో కలిసి దర్బార్‌లో వినతి పత్రం కూడా అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు గ్రామంలో నాలుగు సంవత్సరాల క్రితమే కరెంటు స్తంబాలు ఏర్పాటు చేసి తీగలు లాగి వదిలేసారని నేటివరకు ట్రాన్స్ ఫార్మర్ అమర్చలేదని విద్యుత్ ఇవ్వలేదని ఆయన అన్నారు.

# పంచాయతీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**ఎంపిఓ వెంకటేశ్వరరావు**

పినపాక, డిసెంబర్ 11, (ప్రభాతవార్త

మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కార్యదర్శులను ఎంపిఓ వెంకటేశ్వరరావు ఆదేశించారు. ముఖ్యంగా బ్లీచింగ్, ఫాగింగ్ పనులు వెంటనే నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సోమవారం పలు గ్రామ పంచాయతీలో క్షేత్రస్థాయిలో తిరిగిన ఆయన సిబ్బంది నిర్వహిస్తున్న బ్లీచింగ్ పనులను పర్యవేక్షించారు. ఇటీవల తుఫాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షాలకు గ్రామాల్లో రోడ్ల వెంట గుంటలలో మురుగునీరు పారడంతో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్న నేపథ్యంలో బ్లీచింగ్ పనులు వెంటనే నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా చెత్త నిల్వలు లేకుండా ప్రతిరోజు పంచాయతీ ట్రాక్టర్ల సాయంతో చెత్తను సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పీవీకే5లో టీబీజీకేఎస్ గేట్ మీటింగ్



*కొత్తగూడెం, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5గనిలో గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావ్ పాల్గొని మాట్లాడుతూ... సింగరేణిలో ఏఐటీయూసీతో పాటు మిగతా జాతీయ కార్మిక సంఘాలలో తండ్రి కొడుకుల ఉద్యోగాలను పోగొట్టాయని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కారుణ్య నియామకాల పేరుతో తండ్రి కొడుకుల ఉద్యోగాలను తిరిగి ఇప్పిస్తున్నామన్నారు. త్వరలో టీబీజీకేఎస్ మ్యానిఫెస్టోను విడుదల చేస్తామన్నారు. రాబోయే గుర్తింపు ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, గుత్తుల సత్యనారాయణ, గడప రాజయ్య, నాగార్జున, కనకారావు, కిరణ్, చిలక రాజయ్య, కుమార్, నటరాజ్, సవీర్, వేణుగోపాల్, సక్రు, సాంబయ్య, వల్లాల సాంబమూర్తి, కృష్ణ, కృష్ణయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## బాబా మందిరంలో సామూహిక సత్యసాయి వ్రతాలు

*జూలూరుపాడు, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా మందిరంలో సోమవారం సామూహిక సత్యసాయి వ్రతాలేను ఆచరించారు. కార్తీక మాసం నాల్గవ సోమవారం పురస్కరించుకొని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో సత్యసాయి వ్రతాన్ని ఆచరించారు. ఆలయ పూజారి మాదిరాజు శ్రీరామచంద్రమూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాబా హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## కార్మికవర్గ దిక్సూచి ఏఐటీయూసీ

**- గుర్తింపు ఎన్నికల్లో గెలిపించండి**

*కొత్తగూడెం, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*



ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కార్పోరేట్ ఎక్స్‌ప్లొరేషన్ డిపార్ట్‌మెంట్ వదనద ఏఐటీయూసీ సింగరేణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 27వ తేదీన జరిగే ఎన్నికల్లో పోరాడే సంఘం ఏఐటీయూసీ నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగా వెంకట్, ఎస్వీ రమణమూర్తి, క్రిస్టోఫర్, రాము, నితిన్, నర్సయ్యలు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



*ములకలపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :* మిచౌంగ్ తుపాను ప్రభావంతో మండలంలో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ, అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో మండలంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం సమస్యతో కూడిన వినతిపత్రం తహశీల్దార్ పుల్లారావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుపాను వల్ల పంట నష్టపోయిన వేరుశెనగకు రూ.30వేలు, వరి, మొక్కజొన్నకు రూ.25వేలు, పత్తి రూ.50వేలు, మిర్చి రూ.లక్ష ఎకరానికి పంట పరిహారం అందించాలని, ఇండ్లు కూలిపోయిన వారిని గుర్తించి ఆదుకోవాలన్నారు. తడిచన పంటలను ప్రభుత్వం కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాల కార్యదర్శులు కొర్సా రామకృష్ణ, మండల కమిటీ సభ్యులు నకిరికంటి నాగేశ్వరరావు, ఒరుగంటి శ్రీను, శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన జిల్లా కార్యాలయం ప్రారంభం

*కొత్తగూడెం, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం పోస్టాఫీస్ నుంచి కోర్టుకు వెళ్లే దారిలో సీఈఆర్ క్లబ్ వద్ద బీజేపీ జిల్లా పార్టీ నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ ఆధ్వర్యంలో పూజలు చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా బీజేపీ నూతన కార్యాలయాన్ని త్వరలో అధికారికంగా ప్రారంభిస్తామని, ప్రారంభోత్సవానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రరావు, యెడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, మాధవ్ నాయక్, వెంకట్‌రెడినడ, నరేంద్రబాబు, రాయుడు నాగేశ్వరరావు, రాజేష్ నాయక్, పైడిపాటి రవీందర్, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, చింతలచెర్వు శ్రీనివాసరావు, జల్లారపు శ్రీనివాసరావు, గంధం నాగేంద్రప్రసాద్, రాపాక రమేష్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కమలాపురం ఆశ్రమ విద్యార్థి



*ములకలపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :* మండల పరిధిలోని కమలాపురంలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థి కె.అభిలాష్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. అండర్-14 వాలీబాల్ విభాగంలో అభిలాష్ ఎంపికయ్యాడని, 13న మహబూబ్‌నగర్‌లో జరగనున్న ఈ పోటీలకు హాజరవుతాడని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి అభిలాష్‌ను పీఈటీ వీరభద్రం, భోనసా సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## ఎమ్మెల్యే జారెను సత్కరించిన పేటేటి

*ములకలపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :* అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణను పట్వారిగూడెంలోని సీనియర్ నాయకులు వాసం శ్రీను నివాసంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పేటేటి నర్సింహారావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పాలకుర్తి రవి, యూత్ మండల అధ్యక్షుడు ఎండి.జహీరుద్దీన్, సీనియర్ నాయకులు కాపా సీతారాములు ఉన్నారు.

**జారెను కలిసిన కోఆప్షన్ సభ్యులు :**ఎమ్మెల్యే జారె ఆదినారాయణను మండల ప్రజాపరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ జబ్బార్, మండల టీడీపీ నాయకులు కీసరి లక్ష్మణరావు, కనకం వెంకటేశ్వర్లు, కంటే రామకృష్ణ, కీసరి శ్రీను సోమవారం గండుగులపల్లిలోని ఆయన నివాసంలో జారెను టీడీపీ నాయకులు కీసరి లక్ష్మణరావుతో కలిసి శాలువాతో సత్కరించారు. దీనికి ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ తన విజయం కోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ అండగా ఉంటానని, సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారన్నారు.



## కూనంనేని, కొత్వాలకు సన్మానం

*పాల్వంచ, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*



విజయోత్సవ ర్యాలీ సందర్భంగా పాత పాల్వంచలో సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుకు ఘన స్వాగతం పలికారు. పాత పాల్వంచలోని కొత్వాల నివాసం వద్ద వందలాది మహిళలు, యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా స్వాగతం పలికారు. పొంగులేటి, కూనంనేని, కొత్వాల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. మహిళలు మంగళ హారతులు పట్టారు. భారీ గజమాలతో, శాలువాలతో కూనంనేని, కొత్వాలను సన్మానించారు.

# రైల్వే ప్రయాణీకులకు అవగాహన

*కొత్తగూడెం, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని భద్రాచలం రోడ్ కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ గిరియ్య, ఎస్సై సాయి, ఏఎస్సై స్వామి ఆధ్వర్యంలో రైల్వే ప్రయాణీకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైల్వేలో ప్రయాణం చేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పారు. ప్రాముఖ్యంగా 139 టోల్‌ఫ్రీ నంబర్ హెల్ప్‌లైన్ (బంగారు ఆభరణాలు) పట్ల ప్రయాణీకులు ఏ విధంగా శ్రద్ధ తీసుకోవాలని, పడుకునే సమయంలో మొబైల్ ఛార్జింగ్ పెట్టవద్దని ప్రజలకు సూచించారు. నడుస్తున్న రైలుబండిలో నుంచి ఎక్కడం, దిగడం నేరమని, రైలులో కాలే పదార్థాలు, ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు, పటాకులు మొదలైనవి తీసుకెల్లడం చట్టవిరుద్ధమని అన్నారు.



# కూనంనేనికి అడుగడుగునా జన నీరాజనం

- దేగలమడుగు టూ పాండురంగాపురం వరకు ర్యాలీ
- కొత్తగూడెం నియోజకవర్గంలో ఉత్సాహంగా విజయోత్సవ ర్యాలీ
- చట్టసభలో జనం గొంతుకనవుతా : కూనంనేని



**కొత్తగూడెం, డిసెంబర్ 11 – ప్రభాతవార్త:**
చట్టసభల్లో జనం గొంతుకనవుతానని, ప్రజలు ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యతను విస్మరించబోనని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. సోమవారం సీపీఐ, మిత్రపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని దేగలమడుగు గ్రామం నుంచి భారీ జన సందోహం నడుమ కూనంనేని విజయోత్సవ ర్యాలీ సాగింది. సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, పాత పాల్వంచ మీదుగా పెద్దమ్మ గుడి జగన్నాథపురం వరకు సాగింది. గ్రామ గ్రామాన జనం నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన మాటాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. మిత్రపక్షాల పార్టీల నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి తన గెలుపులో భాగమయ్యారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రాంతానికి తను ఎనలేని కృషిని అందిస్తానని చెప్పారు. పాల్వంచ కొత్తగూడెం రెండు ప్రాంతాలు మున్సిపాలిటీ చెలామణి అవుతునానయని, ఈ రెండింటిని కలిపి కార్పోరేషన్ ఏర్పాటు కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కారోనపరేషన్ అయ్యే విధంగా చేస్తానన్నారు. అంతేకాకుండా కొత్తగూడెం పరిసర ప్రాంతాలైన నరసింహాసాగరం, డేగల మడుగు, మంగపేట, నిమ్మలగూడెం, సూజాతనగర్ లాంటి ఏజెన్సీ లేని ప్రాంతాల్లో కొన్ని పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. గత 45 ఏళ్ల నుంచి ఈ ప్రాంతం ప్రజలు నాపై చూపుతున్న ప్రేమ ఎనలేనిదని అన్నారు. ప్రతీ పేదవాడి అవసరాలను వారి స్థితిగతులను అనుక్షణం తెలుసుకుంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటానని అన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో అభిమానులు, కుల సంఘాల నాయకులు, వ్యాపార వర్గాలు, రాజకీయ నాయకులు కూనంనేనికి నీరాజనాలు పట్టాలరు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, అయోధ్య, డాక్టర్ శంకర్ నాయక్, సాగా సీతారాములు, తోట దేవీప్రసన్న, ఆంతోటి పాల్, సీపీఎం నుంచి కాసాని ఐలయ్య, ముత్యాల విశ్వనాథం, దుర్గారాశి వెంకన్న, సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, పూర్ణచందర్‌రావు, సాయిబాబు, జమలయ్య, వీరస్వామి, మల్లికార్జున్‌రావు, రత్నకుమారి, ధనలక్ష్మి, లక్ష్మీపతి, రాహుల్, భూక్యా శ్రీను, మునిగడప వెంకన్న, గోవిందు పాల్గొన్నారు.







## గణేష్ టెంపుల్‌లో ఎస్పీ దంపతుల పూజలు

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 11 – ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో సోమ వారం నాల్గవ సోమవారం మాసశివరాత్రి సందర్భంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అభిషేకాలు, అన్నాభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ దంపతులు పాల్గొని పూజలు చేశారు. పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారికి ప్రత్యేక పూజలు, ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి 7 గంటలకు గంగాస్వర్ణదుర్గా సమేత శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి కల్యాణం, అనంతరం 8 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

## విద్యార్థులు పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 11 – ప్రభాతవార్త:**




పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు అందరూ పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని మానవ అక్రమ రవాణా నిషేదిత అధికారి, షీ టీం ఎస్సైలు సూచించారు. స్థానిక పులిపాటి ప్రసాద్ నర్సింగ్ కాలేజీలో సోమవారం విద్యార్థులకు బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా, పోక్సో చట్టం, ఇతరుల నుంచి మంచి, చెడు స్పర్శలు, కిడ్నాప్, అక్రమ దత్తతలు, పిల్లలతో యాచక వృత్తిలో దించడం, మానవ అక్రమ రవాణా, చైల్డ్ లైన్ 1098 సైబర్ క్రైం 1930 తదితర వాటి గురించి వివరించారు.

## నిరుపేద చిన్నారులకు దుస్తులు పంపిణీ

బాలు చారిట్రబుల్ ట్రస్ట్ చేయూత

**ఖమ్మం విద్యావిభాగం,డిసెంబర్ 11, ప్రభాతవార్త ః**



ఖమ్మం నగరంలోని ప్రకాశ్‌నగర్‌లో ఉన్న బాలు చారిట్రబుల్ ట్రస్ట్ కార్యాలయంలో సోమవారం ట్రస్ట్ చైర్మన్ సిహెచ్ బాలు ఆధ్వర్యంలో నిరుపేద చిన్నారులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా త్రిటౌన్ ఎస్సై వి భవాని ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు దుస్తులు అందజేశారు. అనంతరం ఎస్సై భవాని మాట్లాడుతూ... ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇటువంటి సామాజిక కార్యక్రమాలు మరెన్నో నర్విహించి అండగా ఉండాలని అభిలాషించారు. దుస్తుల పంపిణీకి చేయూత అందించిన ట్రస్ట్ చైర్మన్ బాలుతో పాటుగా సభ్యురాలు ప్రవళికను ఎస్సై భవాని అభినందించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు ఎస్సైని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మమ్మ, ఆలేఖ్య, కాశమ్మ, సింధు, సిహెచ్ శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.



## ఆస్పిరేషన్ ఇండికేటర్స్‌కు అనుకూలంగా లక్ష్యం సాధించాలి: కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 11 – ప్రభాతవార్త:**
విద్యా, వైద్య, ఇంజనీరింగ్ అధికారులతో ఆస్పిరేషన్ ఇండికేటర్స్‌కు అనుకూలంగా లక్ష్యం సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని ఆస్పత్రుల్లో గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. విద్యాశాఖలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీఈవోకు సూచించారు. మిగిలిన జిల్లా అధికారులందరూ తమ శాఖల్లో ఉన్న పనులన్నీ నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రవీంద్రనాథ్, డీఎం హెచ్‌వో డాక్టర్ శిరీష, సీపీవో శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ కాశయ్య, మార్కెటింగ్ డీఎం కలీం, పంచాయతీ అధికారి రమాకాంత్ రావు, డీఈవో వెంకటేశ్వర చారీలు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కు వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి



- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 11 – ప్రభాతవార్త:**
ప్రజాదర్బార్‌లో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజాదర్బార్ నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తులను తీసుకున్న చర్యలపై నివేదికలు అందజేయాలని అన్నారు. ధరఖాస్తులను ఎండార్స్ చేశారు. పాల్వంచలోని 3వ వార్డు గాంధీనగర్‌కు చెందిన వ్యక్తులు మరుగుకాలువ నిర్మాణం కోసం గుంతలు చేశారని, దాదాపు మూడు నెలలు అవుతున్నా పూర్తి చేయని కారణంగా కాలువ దాటడం ఇబ్బందిగా ఉందని, కొన్నిసార్లు అందులో పడిన దాఖలాలు కూడా లేకపోలేదని, వెంటనే నిర్మాణం చేయాలని కోరారు. దీంతోపాటు సింగరేణి మండలానికి చెందిన ప్రజలు, కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన వారు తమ ధరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్రనాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ డే దరఖాస్తులకు సత్వర పరిష్కారం

## జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

## గ్రీవెన్స్ డే విశేష స్పందన

**ఖమ్మం, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** గ్రీవెన్స్ డే లో అర్జిదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వైరా మండలం జింకలగూడెం, తాటిపుడి గ్రామంకు చెందిన ఎస్.కె. లాల్‌బీ తన సదరన్ సర్టిఫికేట్‌లో ఫోటో, ప్రభుత్వ అధికారుల సంతకాలు ప్రింటు కాలేదని సరిచేయించగలరని, తనకు ట్రైసైకిల్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి బిసి, ఎస్సి కాలనీకి చెందిన కొప్పుల వెంకటరామిరెడ్డి తన కుమార్తె కొప్పుల రమాదేవికి మార్చి, 2023లో వివాహం అయినందున రేషన్ కార్డులో తన కూతురు పేరును తొలగించగలరని కోరగా, కుమార్తెకు బదులుగా తన భార్య కొప్పుల జనకీ పేరును తొలగించారని అట్టి తప్పిదంను సరిచేయ గలరని





సమర్పించిన దరఖాస్తును, కల్లూరుకు చెందిన టి. శిరీష రేషన్ నియామక పరీక్షలో తనకు అన్యాయం జరిగిందని, తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థిని ఎంపిక చేయడం జరిగిందని, తనకు న్యాయం చేయాగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా పౌరసరఫరాల అధికారిని ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం పడమటి తండాకు చెందిన బి. పద్మకుమారి తన కుమార్తె భూక్యా శ్రీలేఖకు మే, 2023న వివాహం జరిగినదని, కళ్యాణలక్ష్మి మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తిరుమలాయపాలెం తమాశీల్దారును ఆదేశించారు. సత్తుపల్లికి చెందిన పఠన్ పాషా తన కాళ్ళు చేతులు పడిపోయినానని ఏ జీవనాధారం లేదని తనకు పెన్షన్ మంజూరు కావడం జరిగిందని కాని, పెన్షన్ జమ కావడం లెదని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహాశీల్దారును కలెక్టర్ ఆదేశించారు. తన ఆరోగ్యం బాగు లేనందున చికిత్స చేయించాలని కోరగా, వెంటనే స్పందించిన కలెక్టర్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, డిసిహెచ్ఎస్ లను చర్యలకై ఆదేశించగా, అంబులెన్స్ రప్పించి, ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకు తరలించడం జరిగింది. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ పెండింగ్ గ్రీవెన్స్ దరఖాస్తులపై సమీక్షించారు. ఇప్పటివరకు 1262 దరఖాస్తులు రాగా, 953 దరఖాస్తులు పరిష్కరించినట్లు, 219 దరఖాస్తులు పెండింగ్ లో ఉండగా, 90 దరఖాస్తులు పరిష్కారానికి ఇతర సంబంధిత శాఖలకు ఫార్వార్డ్ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి. గణేష్‌జ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ కు ఎంపికైన రెజొనెన్స్ విద్యార్థి



**ఖమ్మం, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** నల్గొండలో జరిగిన స్టేట్ కరాటే చాంపియన్షిప్ అండర్-17, 58 కేజీల బాలుర విభాగంలో రెజోనెన్స్ కళాశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సయ్యద్ ఆదిల్ పాషా పాల్గొని జిల్లా, రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించి నేషనల్ లెవల్ లో ఢిల్లీ లో జరగబోయె ఈవెంట్ కి అర్హత సాధించాడు. అండర్ 17 బాలికల విభాగంలో విభాగంలో రెజోనెన్స్ కళాశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సయ్యద్ సాలేహిన్ జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించి, రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి నాగేంద్ర కుమార్ కొండా శ్రీధర్ రావులు మాట్లాడుతూ చదువుతో పాటుగా అన్ని రంగాలలో శిక్షణ ఇవ్వడం తమ కళాశాల ప్రత్యేకత అని తెలిపారు. కళాశాల పేరును అత్యుత్తమ స్థానంలో నిలిపినందుకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, కొండా శ్రీధర్ రావు గార్లు మాట్లాడుతూ ఇంటర్ తో పాటే ఐఐటి, ఎన్ఐటి. మరియు ఇఎమ్‌సిఇటి వంటి అన్ని జాతియ, రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం తమ కళాశాల ప్రత్యేకత అని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఆర్ వి నాగేంద్ర కుమార్ కొండా శ్రీధర్ రావు, ప్రిన్సిపల్స్ సతీష్, భాస్కర్ రెడ్డి, శాంతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన తిలక్

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్కను, వ్యవసాయ, చేనేత శాఖల మంత్రి



తుమ్మల నాగేశ్వరరావులను వారి స్వగృహం వద్ద కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి, ఖమ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు,



మాజీ కార్పొరేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పుష్పవతి మృతి పట్ల పువ్వాడ సంతాపం

### -పూలమాలలు వేసి పాడె మోసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తన బాబాయి పువ్వాడ కృష్ణ సతీమణి పువ్వాడ పుష్పవతి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. 41వ డివిజన్‌లోని పాత కలెక్టరేట్ వెనుక గల వారి నివాసంలో ఉంచిన ఆమె భౌతికకాయాన్ని ఆయన సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాచరు. ఆమె పాడే మోసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్ధించారు. అనంతరం



బల్లేపల్లి వైకుంఠధామం నందు నిర్వహించిన ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి వెంట ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, మేయర్ పూనుకొల్లు నీరజ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, పారా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.







## ఎంపి వద్దిరాజు ప్రత్యేక పూజలు

**ఖమ్మం, ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం ఎన్ఎస్‌పి క్యాంపులోని సీతారామంజనేయ, కాల్వొడ్డున ఉన్న గుంటు మల్లేశ్వరస్వాముల ఆలయాలను సందర్శించారు. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ప్రముక రియల్ ఎస్టేట్ వ్యాపారి గణేష్‌లతో కలిసి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. వేద పండితులు పూలమాలలు, కండువాలతో వారిని సత్కరించి ఆశీర్వచనాలు పలికారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మల్లేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం చేసేందుకు లక్ష రూపాయలు అందించారు.

## ఎస్‌బిఐటీలో విదేశీ ఉన్నత విద్యపై అవగాహనా సదస్సు

**ఖమ్మం విద్యా విభాగం, డిసెంబర్ 11, ప్రభాతవార్త ః**





ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం తెలంగానా ఓవర్సీస్ కంపెనీ ఆధ్వర్యంలో విదేశాలలో ఉన్నత విద్యపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు కార్తీక్, స్వప్నలు హాజరై విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే సమయంలో ఉపకార వేతనాలు ఏలా పొందాలి, ఎటువంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి, అధ్యాపకులు బోధించే విధానంను ఏలా అర్దం చసుకోవాలి, విదేశాల్లో ఇతరులతో ఏలా ప్రవర్తించాలి.... తదితర అంశాలపై వారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. అదే విధంగా విదేశాలలోని కంపెనీలపై ఉద్యోగాలపై వాటిని సాధించేందుకు ఎటువంటి పద్దతులు అవలంభించాలి లాంటి అంశాలపై వివరించారు. అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ.... విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా ముందుకు సాగితే దేనినైనా సాధించవచ్చునని అన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు పేదరికం అడ్డు కానే కాదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి దాత్రి, ప్రిన్సిపల్ డా॥ జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ అమిత్ బిందాజ్, ఎకాడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, డా ఎవివి శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, డా॥ జె రవీంద్రబాబు, డా॥ ఎన్ శ్రీనివాసరావు, టీపీఓఎన్ సవిత తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-నిరుపేదలకు అండగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం**

**-మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 11 :



ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన (చేయూత)రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. నిరుపేదలకు అండగా ఆరోగ్యశ్రీ పథకం అని, ఎంతగానో పేదలకు ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 6 గ్యాంరటీ పథకాలు నూతన ప్రభుత్వం కొలువు తీరిన వెంటనే రెండు గ్యాంరటీ పథకాలకు శ్రీకారం చుట్టడం జరిగిందాన్నరు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన చేయూత రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం రూ.10లక్షల పథకం అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అమలుకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎం పానల్డ్ ఆసుపత్రుల్లో తక్షణమే అమలులోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా కార్పోరేట్ వైద్య అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యనరకమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద సంతోష్‌కుమార్, కాటిబోయిన నాగేశ్వరరావు, పీరినాకి నవీన్, ముత్తినేని సుజాత, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన సీఐలు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 11 :



పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును సోమవారం మణుగూరు సీఐ ఎ.రమాకాంత్, ఏడూళ్ల బయ్యారం సీఐ శివప్రసాద్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మణుగూరు రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 11 :



మణుగూరు రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డిని ఎన్నికయ్యారు. మణుగూరు రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించి నూతన అధ్యక్షులుగా నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి(శ్రీభార్గవ్ ఆటో మోబైల్స్)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ నెల 24తేదీన రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో వనభోజన మహోత్సం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రెడ్డి కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 11 :




మణుగూరు లయన్స్ క్లమ్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కూనవరం గ్రామంలో పక్షవాతంతో బాధపడుతున్న మహిళకు రూ.2వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రటరీ మీరా హుస్సేన్, ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సూటబుల్ జాబ్స్ అగ్రిమెంటు అమలు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 11 :



సింగరేణి సంస్థలో పని చేసే ఈపీ ఆపరేటర్స్‌కు సూటబుల్ జాబ్స్ అగ్రిమెంటు అమలు చేయాలని ఇందుకు పూర్తి సహాయ సహకారాలు అందజేయాలని కోరుతూ మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్స్ హెచ్ఎంఎస్ యూనియన్ నేత రియాజ్ అహ్మద్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ వైస్ ప్రసిడెంట్ కె.శ్రీలత, ఏరియా ఈపీ ఆపరేటర్స్ ఎస్డీ నాసర్ పాషా, గట్టయ్య, శనిగారపు కుమారస్వామి, మేకల ఈశ్వర్, జానకి ప్రసాద్, అహ్మద్, సుదర్శన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాటాలు

**-సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 11 :




సింగరేణి కార్మిక హక్కుల కోసం సీపీఎం, సీఐటీయూ ఎన్నో పోరాటాలు చేసిందని సీపీఎం జిల్లా కార్యదర్వి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన సోమవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి ఎన్నికల్లో సీఐటీయూని ఆదరించాలని అన్నారు. సీఐటీయూ సింగరేణి కార్మికుల హక్కుల కోసం శక్తివంచన లేకుండా పని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు గద్దల శ్రీను, కొడిశాల రాములు, సత్రపల్లి సాంబశివరావు, లక్ష్మణ్‌రావు, నాగమణి, పద్మ, సుధాకర్, ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల సమరానికి సన్నాహాలు

కరకగూడెం,ప్రభాతవార్త:



శానసభ ఎన్నికలు ముగిసిన కొద్దిరోజులకే మరో సమరానికి రంగం సిద్ధమవుతోంది.పంచాయతీ ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది.ప్రస్తుత గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ఫిబ్రవరి మొదటివారంతో ముగియనుంది.దీంతో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన సిబ్బంది వివరాలు సేకరించాలని ఎన్నికలు సంఘం ఆదేశించడంతో కలెక్టర్లు అప్రమత్తమయ్యారు జనవరిలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభించారు.రిజర్వేషన్ల వివరాలు పంపాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు రావడంతో సేకరించి జిల్లా పంచాయతీ అధికారికి పంపించడంలో వారు నిమగ్నమయ్యారు.2019లో ఖరారు చేసిన రిజర్వేషన్లనే ఈ సారి కొనసాగించే అవకాశముంది.కరకగూడెం మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన మండలనాయకలు

కరకగూడెర,ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన శాసనసభకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటిచేసి ఎమ్మెల్యే గెలపొందిన పాయం వెంకటేశ్వర్లు,అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి మెదటిసారి మణుగురు వచ్చిన సందర్భంగా కరకగూడెం మండల నాయకులు ఆయనను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

**-మణుగూరు మాజీ జెడ్పీటీసీ దుర్గ ఆర్డీవోకు వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 11 :




పినపాక నియోజకవర్గంలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ మణుగూరు మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ సోమవారం భద్రాచలం ఆర్డీవోను కలిసి వినతి పత్రం అందజేశారు. అన్ని మండల కేంద్రాల్లో గోడౌన్లు నిర్మించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



ఇల్లందు,అర్బన్,డిసెంబర్11, ప్రబాతవార్త:

ప్రస్తుతం జరిగే పార్లమెంట్ సమావేశంల్లో ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ద కలిపించాలని డిమాండ్ చేస్తు ఈనెల18,19 తేదిల్లో నిర్వహించే ఛలో ఢీల్లి కార్యక్రమాన్ని విజయవంత చేయాలని జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షుడు ఆదూరి రవి మాదిగ సోదరులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగ సోమవారం ఆర్ఎండ్‌బి గెస్టుహౌజ్ నందు నియోజవర్గ ఇంచార్జీ ముత్యాల శ్రీనువాస్ అధ్వర్యంలో నిర్వహించన సమావేశంలోఅయన పాల్గొని మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం బిజేపి ప్రభుత్వం, ప్రధాని మోది ఎస్సీ వర్గాకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమేధావులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొనలని పిలుపునిచ్చారు. ఇదిఇలా ఉండగ మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు పిడమర్తిరవి పిలుపు మేరకు ఈ కార్యాక్రమన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వెంకన్న, రాజలింగు, శ్రీనివాస్, రాంబాబు, వీరబాబు, మల్లేష్, విజయ్, సువవార్త, స్వర్ణకుమారి, సంజీవ్‌రావు, భాగ్య, దుర్గా, ఉషా, ఇందిరా, కోటయ్యు, శివాజీ, బన్నీ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే కోరం

### -ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు-పట్టణంలోని ప్రధాన, పురవీధుల్లో ర్యాలీ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కాంగ్రెస్‌ను ఆదరించి ఓటేసీ గెలపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అంటూ కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందేలా కృషి చేస్తానని ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం అనంతరం ఇల్లెందుకు వచ్చిన ఎమ్మెల్యే కోరం





కనకయ్యకు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. కరెంట్ ఆఫీస్ సెంటర్ నుంచి పట్టణంలోని ప్రధాన రహదారులు, పురవీధులు మీదుగా భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు బాణాసంచా కాలుస్తూ నృత్యాలు వేస్తూ సంబురంగా కనకయ్యకు స్వాగతం పలుకుతూ ప్రదర్శనను నిర్వహించారు. ర్యాలీలో బాగంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. జగదాంబ సెంటర్‌లో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు భారీ గజమాలతో యూత్ నాయకులు మెరుగు కార్తీక్ ఆధ్వర్యంలో భారీగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను, కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను తెలియజేశారు. తనపై కాంగ్రెస్‌పై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ముచేయబోనని కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటిని తీర్చడంతో సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి పేదవాడి గడపకు చేరేలా చూస్తానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇచ్చిన ఆరుగ్యారెంటీల్లో రెండింటిని అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్‌రావు సహకారంతో ఇల్లెందు నియోజకవర్గంను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానన్నారు. ఈ స్వాగత వేడుకల్లో ఇల్లెందు పురపాలక ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, తెదేపా నాయకులు ముద్రగడ వంశీ, సిపిఐ నాయకులు కె.సారయ్య కాంగ్రెస్



నాయకులు చిట్టిబాబు, భోళ్ల సూర్యం, కౌన్సిలర్ పత్తి స్వప్న, మొగిలి లక్ష్మి, పింగళి నరేశ్, తదితర ముఖ్యనాకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో సందల్ కార్యక్రమం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందులోని సత్యనారాయణ పురం గ్రామ అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న 21వ ఉర్సు వేడుకల్లో బాగంగా మొదటి రోజు సందల్ కార్యక్రమంలో బాగంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. పట్టణంలోని నెం. 2బస్తీలోగల హజరత్ నాగుల్‌మీరా దర్గా షరీఫ్‌లో కన్నుల పండుగగా సందల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం సాయంత్రం సందల్‌ను నెం. 2బస్తీలోని దర్గా నుంచి సత్యనారాయణపురం హజరత్ నాగుల్‌మీరా



మౌలా చాంద్ షరీఫ్ దర్గాకు ప్రత్యేకంగా అలంకరించి వాహనంలో సందల్‌ను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో దర్గా మాలిక్‌లు భక్తులు అశేషంగా పాల్గొని పూజలను నిర్వహించారు. నేడు ఉర్సు వేడుకలకు సంబందించి ప్రత్యేక ఘట్టం కావడంతో ఇల్లెందు ప్రాంతానికి భారీగా ఇంతర ప్రాంతాలకు తరలి వస్తున్నారు. ఉర్సు వేడుకల్లో బాగంగా సత్యనారాయణపురం నాగుల్ మీరా దర్గా ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## శైవక్షేత్రాలకు పోటేత్తిన భక్త జనం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో శైవక్షేత్రాలకు భక్తులు ఉదయం నుంచే పోటెత్తారు. గత నెల రోజుల నుంచి కార్తీక మాసంను పురస్కరించుకొని శివుడికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్న భక్తులుసోమవారంచివరిరోజుకావడంతోశివుడికిఅభిషేకాలు, రుద్రాభిషేకాలు, కుంకుమార్చనలు, అర్చనలు, ప్రత్యేకపూజలను నిర్వహించారు. భక్తుల తాకిడితో శైవక్షేత్రాలన్నీ కిటకిటలాడాయి. భక్తి శ్రద్దలతో శివుడికి పూజలు నిర్వహిస్తే తమ కష్టాలు తరలిపోతాయని తమ కష్టాలను తీర్చాలంటూ మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



## ఎమ్మెల్యే కోరంను సన్మానించిన గోచికొండ

ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఇల్లెందు ఎమ్మెల్యేగా ఎన్నికైన కోరం కనకయ్యను సోమవారం ఘనంగా సన్మానించారు. ఇల్లెందుకు విచ్చేసిన కోరం కనకయ్యను ఆమె శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లెందు గడ్డ కాంగ్రెస్ అడ్డా అని ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు గట్టి పట్టుందని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మొదటి రెండు అమల్లోకి తీసుకొచ్చిందని మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీని ప్రా ం ం బి. ం చ డ ం సంతోషకరమన్నారు. ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేగా మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యే కోరంను కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ జానీపాష, ఐఎన్‌టీయూసీ నాయకులు గోచికొండ సత్యనారాయణ పాల్గొన్నారు.






## తుఫానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



ఇల్లందు,అర్బన్,డిసెంబర్11, ప్రబాతవార్త:

తుఫాను మూలన తడసిన ధాన్యన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులను అదుకోవాలని ఎన్డీ, ఏఐకేఎంఎస్‌ల అధ్వర్యంలో రైతులు సోమవారం తహశీల్థార్ కు వినిత పత్రాన్ని అందజేశారు.. ఈ సంధర్భంగ ఎన్డీ డివజిన్ కార్యాదర్శి తుపాకుల నాగేశ్వరరావు, మాట్లాడుతూ, ఆకాలంగ మిచాంగ్ తుఫాన్ రూపంలో తీవ్రంగ నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల కొత్త ప్రభుత్వం అదుకోవాలని ఎన్డీ, ఏఐకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని పోలారం, మర్రిగూడెం పంచాయతీల్లో పంటనష్టపోయిన ప్రాంతాలను వారు పరిశీలించారు. ఆరుగాలంపండించిన పంట చేతికి అంది వచ్చే సమయంలో మిచాంగ్ మింగివేసిందన్నారు. కుప్పలు కొట్టి కల్లాలో ఉన్న వరి, కొత దశలోఉన్న మిర్చి, తదితర పంటలుతీవ్రంగ నష్టంపోయ్యాయన్నారు. ఈ రైతాందన్ని ప్రభుత్వం అదుకోవాలన్నారు. పంటనష్టపోయిన రైతులకు వరికి రూ.30 వేలు,, మొక్కజోననకు రూ. 20వేలు,, పత్తికి రూ.30, మిర్చికి ఎకరాకు రూ 50వేలు, కూరగాయల సాగురైతుకు రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవ్వాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాకన్న, సారంగపాణి, నాగేశ్వరరావు, నరసింహారావు, సంగయ్య, సర్పంచ్‌లు సరోజా, చింత రజీత, ఎంపీటీసీ పాపమ్మ, కోటమ్మ, మంగ్మ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్స్ నిర్వహణలో నిర్లక్ష్యపు అధికారులపై చర్యల తీసుకోవాలి



ఇల్లందు,అర్బన్,డిసెంబర్11, ప్రబాతవార్త:

ఇల్లందు హస్టల్స్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలకు రక్షణ కరువైందని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు కలెక్టర్ ప్రియాంకను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు వారు సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఇల్లందు హస్టల్స్ పరిస్థితిని వివరించారు. హస్టల్స్ వార్డెనుల పర్యవేక్షన సరిగా లేకపోవటం మూలన విద్యార్థులు ఎవరికిచేప్పకుండ ఇంటికి వెళ్లిపోతున్నరన్నారు. దీంతో వారి తల్లిదండ్రుల తోపాటు, వార్డెనులు సైతం ఆందోళనకు గురికావాల్సి వస్తుందన్నార. ఇలాంటి సంఘటనలుజరగకుండా నిర్వహకలు కట్టుదిట్టమైన చర్యలు, ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ,హరిష్, గణష్, ప్రణయ్‌పాంబ, అభిమన్యూలు ఉన్నారు

# ఘనంగా కార్తీక సోమవార పూజలు

## దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** ఆఖరి కార్తీమమాస సోమవార పర్వదినాన్ని పురష్కరించుకొని పలువురు భక్తులు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 4గంటల నుండే భక్తులు కార్తీక పుణ్య స్నానాలు ఆలచరించి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, కోనేటి బజార్‌లోని శివాలయం, లక్ష్మిగణపతి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, శిరిడిసాయి బాబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. శివాలయంలో స్వామివారికి



ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పలు ద్రవ్యాలతో అభిషేకాలను జరిపారు. అదే విధంగా పలువురు భక్తులు నాగేంద్రునికి పుట్టలో పాలు పోసి పూజలు చేసి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. కోనేటి బజార్‌లోని శివాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. మహిళలు దేవాలయాల వద్దకు చేరుకొని తెల్లవారుజామున మరియు సాయంత్రం కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో దేవాలకు భక్తులు పోటెత్తారు.

# బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

## సంక్షేమ పథకాలను ప్రారంభించిన జారె

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన



మహాలక్ష్మి పథకాన్ని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఆయన ప్రారంభించారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ప్రారంభంలో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన ఆయన మహిళలకు ఉచిత బస్ టికెట్‌ను అందించారు. పలువురు ట్రాన్స్‌జెండర్‌లు



పాల్గొని తమను కూడా ప్రభుత్వం గుర్తించి ఈ పథకంలోకి వర్తింప చేయడం సంతోషకరంగా ఉందని అన్నారు. అనంతరం స్థానిక సిహెచ్‌సిలో రాజీవ్‌ఆరోగ్యశ్రీ రూ.10లక్షల పెంపుకు సంబంధించిన కార్డులను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేసి చూపించిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని, ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు. మహిళలు ఉచిత్ బస్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ పథకం ద్వారా చాలామందికి ఆర్థికంగా కొంత వెసులుబాటు దక్కనుందని అన్నారు. అదే విధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10లక్షలకు పెంపు పేద ప్రజలకు వరమని అన్నారు. దీని ద్వారా మెరుగైన కార్పొరేట్ వైద్యం ప్రజలకు అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, జెడ్పీటిసి



చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిక్షా మోటార్‌కు ఆర్థిక సాయం



**వైరా,డిసెంబర్11,ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో ఒరునస వెంకటేశ్వర్లు రిక్షా కార్మికుడికి పేగుకు ఆపరేషన్ చేయించుకున్న పరిస్థితి తెలుసుకొని రిక్షాకు మోటార్ ఏర్పాటు చేసే నిమిత్తం లయన్స్‌క్లబ్ వైరా సభ్యులు డాక్టర్ ఘట్టమనేని బాబురావు, మల్టిపుల్ కోఆర్డినేటర్ నరేందర్‌రెడ్డి, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్‌రావు, జిల్లా గవర్నర్ సిహెచ్‌వి.శివప్రసాద్, నంబూరు మధు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, యు.శ్యామ్‌బాబు, డాక్టర్ హరిత, డాక్టర్ టి.మహేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, చింతోజు నాగేశ్వరరావు, చింతనిప్పు వెంకటయ్య, పెనుగొండ ఉపేంద్రరావుల సహకారంతో రూ.16వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్టిపుల్ కోఆర్డినేటర్లు ఆవుల గోపాలరావు, దీపక్, బట్టాచారి, శ్రీనివాసరావు, గాట్ అంబాసిడర్స్ మోతుకూరి మురళీధర్‌రావు, ఆర్.రాఘవరెడ్డి, దారా కృష్ణారావు, సాతులూరి సత్యనారాయణ, రాయల శాంతయ్య, ఎఫ్‌డబ్ల్యూసి కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి, రీజన్ చైరనమన్ లగడపాటి ప్రభాకర్, రాజయ్య, చలపతిరావు, జోన్ చైరనమన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్, గ్రేట్ విజన్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, కిషన్, తోటకూర శ్రీకాంత్, కొల్లా రాంబాబు, కట్ల సురేష్, రాయపూడి వెంకటేష్, నారాయణ, తాటికొండ బాపనయ్య, గుప్తా, చెరుకూరి శ్రీనివాసరావు, జి.రామకృష్ణ, గద్దె నీరజ, వై.బుచ్చిరామారావు, సత్తుపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, తల్లాడ, కల్లూరు, వి.ఎం.బంజర, అశ్వారావుపే లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 11, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామివారి దేవాలయంలో కార్తీక మాసాన్నిపురస్కరించుకుని సోమవారం శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిగింది. ప్రాత:కాలం నుండి స్వామివారికిప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధానార్చకులుసత్యనారాయణశర్మ స్వామివారి కళ్యాణం జరిపించగా, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు కన్యాదాతగా వ్యవహరించి ముత్యాల తలంబ్రాలను



సమర్పించారు. కార్తీకమాసం చివరి సోమవారం, అందునా మాస శివరాత్రి కలిసి రావటంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్నప్రసాద వితరణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ . సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.




# జారెను సన్మానించిన స్వామిదొర



**దమ్మపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం అనంతరం స్వగ్రామానికి వచ్చిన జారె ఆదినారాయణను అశ్వారావుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కాంట్రం స్వామిదొర సోమవారం కలిశారు. జారె స్వగ్రామం గండుగులపల్లిలో జారెను కలుసుకొని శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని చండ్రుగొండ, దమ్మపేట, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి మండలాల టిడిపి అధ్యక్షులు వారధి సత్యనారాయణ, ఎండి వలీపాషా, నార్లపాటి శ్రీనివాసరావు, పారుగంటి రామారావు, సొసైటీ డైరెక్టర్‌లు కట్టం ఎర్రప్ప, నందమూరి నాగు, సుబ్బారావు, జోగారావు, డాక్టర్ రాము, శోభన్, రమాదేవి, మాజీ ఎంపిటిసిలు, మాజీ జెడ్పీటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం





**దమ్మపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు దమ్మపేట హైస్కూల్‌లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని దమ్మపేట, నాగుపల్లి, మల్కారం, పట్వారిగూడెం పాఠశాలలకు సంబంధించి సబ్జెక్ట్ ఉపాధ్యాయులు పాల్గొనగా వారికి ఉన్నతి లక్ష్యాలపై వివరించారు. కాగా ఈ కార్యక్రమాన్ని జిల్లా మానటరింగ్ సెక్టోరియల్ అదికారి నాగరాజు సందర్శించి తనిఖీ చేశారు. అంశానికి సంబంధించిన అమలుతీరును ఉపాధ్యాయులను అడిగి ఆయన తెలుసుకున్నారు. అనంతరం పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం మండలంలోని సరోజనాపురం ప్రాదమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో అమలౌతున్న ఎఫ్ఎల్ఎన్ పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కీసరి లక్ష్మి, నోడల్ అధికారి జగపతి, కాంప్లెక్స్ హెచ్ఎంలు, సబ్జెక్ట్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన జారె



**అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం పరిశీలించారు. మండల పర్యటనలో ఉన్న జారె ముందుగా కేంద్రం వద్ద వర్షానికి తడచిన ధాన్యం రాశులను పరిశీలించారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అదే విధంగా గౌడబజార్‌లో నీట మునిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. సదరు విషయాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పనులు చేపట్టాలని, నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పల ఇరుముడి

## -అన్నదానం నిర్వహించిన అయ్యప్పలు-అన్నదానంను ప్రారంభించిన మండేపూడి శ్రీనివాసరావు





**కారేపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**
కారేపల్లి మండల కేంద్రమైన కారేపల్లిలో గల సాయిబాబా మందిరం పరిసరాల్లో ఏర్పాటు చేసిన అయ్యప్ప పీఠం వద్ద మాలదారులు సోమవారం ఇరుముడిని నిర్వహించారు. 41రోజులు మండల దీక్ష చేసిన అయ్యప్ప మాలదారులు మొక్కులు తీరుచకోవటానిఇక ఇరుముడిని ఎత్తుకుని శబరిమల బయలుదేరారు. శబరి యాత్ర సందర్భంగా అయ్యప్ప ఇరుముడిని గురుస్వాములు గొడుగు శ్రీనివాస్, కేసగాని బాలకృష్ణ, జంగ వెంకటేశ్వర్లు, బోళ కుమారస్వామిల మార్గదర్శకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప శరణుఘోషతో కారేపల్లిలోని పరిసర ప్రాంతమంతా మారుమ్రోగింది. ఇరుముడి కార్యక్రమానికి భారీగా జనం రావటంతో నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానంను కారేపల్లిలోని పెద్దమ్మతల్లి దేవస్థానం చైర్మన్ మండేపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం స్వాములు నగర సంకీర్తనలు చేపట్టారు. ఈ నగర సంకీర్తనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాములను అన్వయించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లయనిజం ఎక్కడ అవసరం ఉంటే అక్కడ ఉంటుంది

## ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు

**వైరా,డిసెంబర్11,ప్రభాతవార్త:**
ప్రపంచంలో ఏ దేశంలోనైనా లయనిజం ఎక్కడ అవసరం అనుకుంటే అక్కడ ఉంటుందని లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వైరా విచ్చేసిన ఆయన క్లబ్ సభ్యులు ఉద్దేశించి జిల్లా గవర్నర్ సిహెచ్‌వి.శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం



జిల్లా క్లబ్‌లు సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు మిషన్ 1.5 పిలుపు మేరకు 15లక్షల మంది సభ్యత్వాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం 13లక్షల మంది సభ్యత్వాలు ఉన్నాయని అన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో 15లక్షల టార్గెట్ పూర్తి చేయాలని ఆలోచనతో ఉన్నామని ఆయన తెలిపారు. ఈ క్రమంలో జిల్లా 320ఈలో 200 మంది



సభ్యులు చేర్పించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి క్లబ్ నుండి ఐదుగురు కొత్త సభ్యులను చేర్పించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ లయన్ అరవింద్‌రెడ్డి నాయకత్వంలో ఫౌండేషన్ యొక్క ఔన్నత్యాన్ని లయన్ మెంబర్లు అందరికి తెలియపరచడం కోసం 25వేల డాలర్లు ఒక వారం రోజులు ఇస్తామని ప్రామిస్ చేశారని బాబురావు తెలిపారు. జిల్లాలో క్లబ్ నాయకులు



కొత్త సభ్యులు చేర్పిస్తామని కొత్త క్లబ్‌లు ఇస్తామని కూడా చెప్పడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌సిఐఎఫ్ ఏరియా లీడర్ నరేందర్‌రెడ్డి, జిఎల్‌టి కోఆర్డినేట్ ఆవుల గోవిందరావు, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్‌రావు, నంబూరి మధుసూదన్‌రావు, ఫూట్ అంబాసిడర్లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మోత్కూరి మురళీధర్‌రావు, దారా కృష్ణారావు, ఏ.రాఘవరెడ్డి, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సాతులూరి సత్యనారాయణ, ట్రెజరర్ రాయల శాంతయ్య, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, రీజన్ చైర్మన్‌లు లగడపాటి ప్రభాకర్‌రావు, గబ్బెట రాజయ్య, కొటారు



చలపతిరావు, జోన్ చైర్మన్‌లు మందపాటి ప్రభాకర్‌రెడ్డి, డిపిసి రావు, కొరకొప్పుల శ్రీధర్‌గౌడ్, రీజన్ సెక్రటరీ వై.బుచ్చిరామారావు, ఎఫ్‌డబ్ల్యూసి కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి, వైరా లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ పెనుగొండ ఉపేందర్‌రావు, గ్రేట్ విజన్ క్లబ్ ప్రెసిడెంట్ వుంద్రు వరలక్ష్మి, క్లబ్ సభ్యులు గద్దె నీరజ, పులి కృష్ణార్జున్‌రావు, ఏపూరి రాజారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, తోటకూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిటెక్ విద్యార్థికి లాప్టాప్ వితరణ

**వైరా,డిసెంబర్11,ప్రభాతవార్త:**



గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో వైరా మండలం సిరిపురంకు చెందిన బిటెక్ చదువుతున్న ముత్తయ్యకు లాప్టాప్ అందించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ లయన్స్ విద్యాట్రస్ట్ స్థాపించి దాని ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులకు చేయూత ఉన్నత విద్యకై లాప్టాప్ అందించిన ట్రస్ట్ చైర్మన్, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ సిహెచ్.వి.శివప్రసాద్, మల్టిపుల్ చైర్మన్ తీగల మోహన్‌రావు, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, ఉమెన్స్ కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి ప్రసాద్, జెడ్‌సి డాక్టర్ శ్రీధర్‌గౌడ్, తోటకూర శ్రీకాంత్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి నిలయం దివ్యాంగులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ

**వైరా,డిసెంబర్11,ప్రభాతవార్త:**



రెబ్బవరం గ్రామస్థులు గుత్తా వీరస్వామి జ్ఞాపకార్థం వారి సతీమణి గుత్తా అంజమ్మ బోనకల్ శాంతి నిలయంలోని దివ్యాంగులకు దుప్పట్లు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అనాథ దివ్యాంగ పిల్లలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గుత్తా అంజమ్మ మాట్లాడుతూ దివ్యాంగులు దేవుని స్వరూపాలని, ప్రతిఒక్కరూ దివ్యాంగ బాలలకు చేయూత ఇవ్వాలని కోరారు. జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సమాజం పట్లబాధ్యత, సేవా గుణం, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, శాంతి నిలయం సిస్టర్ ఆల్ఫీ, రెక్కల బేబికుమారి, సిలివేరు రామకృష్ణ, పల్లపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి కబడ్డికి ఎంపికైన మాదారం జేడీఎవి విద్యార్థులు



**కారేపలి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**
సింగరేణి మండలం మాదారం జెడిఏవి పాఠశాలకు చెందిన 5గురు విద్యార్థులు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె మాధవి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మాదారం పాఠశాలలో ఆమె మాట్లాడుతూ.... పాఠశాలకు చెందిన 5గురు విద్యార్థులు సందీప్, రాకేష్, దినేష్, వరుణ్, ఉదయ్‌కిరణ్‌లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్‌లో 2024 జనవరి 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు జాతీయ స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ డీఏవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 9,10వ తేదీలలో హైదరాబాదులోని సఫిల్‌వాడ్, డీఎవి స్కూల్‌తో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచిన జి రాజేష్, అరవింద్, హర్షవర్ధన్‌లను అభినందించారు. మాదారం జెడిఎవి హైస్కూల్ విద్యార్థులు అండర్ 14 విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. పీఈటి ఆనంద్ శిక్షణలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలలో విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాలకు మంచి గుర్తింపు తెస్తున్న విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## నేడు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

**కారేపల్లి,డిసెంబర్ 11, ప్రభాతవార్త :**
వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ మంగళవారం కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని తహాశీల్దార్ సురేష్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహాశీల్దార్ సురేష్ విలేకరులతో మాట్లాడుతూ.... మండలానికి ఇటీవల మంజూరైన 5 కళ్యాణలక్ష్మి చెక్కులను మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఫంక్షన్ హాల్లఓ (వైఎస్ఎన్) 12వ తేదీన ఉదయం 10:30గంటలకు నూతనంగా ఎన్నికైన వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మండల అదికారులు హాజరు కావాలని సూచించారు.

## వైరా ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ

**కారేపలి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**



వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌ను కొత్తగూడెంలోని ఆయన స్వగృహంలో సోమవారం కారేపల్లి మండల సీఐ బి తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పాల రామారావులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటుగా ఎస్సీ సెల్ కారేపల్లి మండల ప్రెసిడెంట్ మేదరి టోనీ, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, సీనియర్ నాయకులు గుగులోత్ భీముడు, తోటకూరి రాంబాబు, మేదరీ రాజ పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని పలు గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఇంటికి వెళ్ళి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సీ బాలికల హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి



__సత్తుపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :__ సత్తుపల్లి పట్టణంలోని ఎస్సీ ఇంటిగ్రేటెడ్ బాలికల హాస్టల్‌ను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థులకు ప్రభుత్వం నుండి అ ందుతున్న భోజన సౌకర్యాలు, మెను తదితర విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్‌లోని స్టడీ రూమ్, కిచెన్, స్టాక్ రూమ్ అన్ని గదులలో కలియతిరిగి పరిశీలించారు. హాస్టల్‌లో ఏ విధమైనటువంటి సమస్యలున్నా తమకు తెలియజేయాలని ఆమె విద్యార్థులను కోరారు. అదే విధంగా విద్యార్థుల చదువు విషయమై అడిగి తెలుసుకున్నారు. అంనతరం విద్యార్థులతోపాటు అల్పాహారం స్వీకరించారు. ఎమ్మెల్యే వెంట పట్టణ ప్రముఖులు చల్లగుళ్ల నర్సింహారావు, మాజీ ఎంపిపి చెల్లారి వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులున్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా



__సత్తుపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :__ సత్తుపల్లి మున్సిపాలిటీలో అతి తక్కువ వేతంతో పనిచేస్తున్నటువంటి కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి కార్మికులు ఎమ్మెల్యేను కలిసి ఆమెకు సన్మానం చేశారు. అనంతరం వారు తాము శ్రమ దోపిడికి గురవుతున్నామని, శ్రమకుతగ్గిన వేతనం ఇవ్వడం లేదని, తమకు ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల అనేక మంది మమ్ములను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రంలో ప్రజా పరిపాలన ఏర్పడిందని, నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా రంజక పాలన కొనసాగుతుందని, మీకు ఈ ప్రభుత్వంలో సముచిత స్థానం, గౌరవం లబిస్తుందని,మీ సమస్య ఏదైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళిక్ల పరిష్కరిసానని ఎమ్మెల్యే రాఘమయి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలోరాణి, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, నాగులమీర, మందపాటి పద్మజ్యోతి, కాంగ్రెస్ ప్రముఖులు చల్లగుళ్ల నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికచేయూత

__గార్ల, డిసెంబర్11 ప్రభాతవార్త:__ మండల కేంద్రంలోని చాపలమార్కెట్ సమీపంలో గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కొండ శేఖర్‌కు పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆర్థిక చేయూత అందించారు. సోమవారం బాదితుఢి నివాసంలో చైర్మన్ దుర్గాప్రసాద్ నేను సైతం అంటు కాంగ్రేస్‌పార్టి నాయకులతో కలిసి శేఖర్‌ను పరామర్శించి ఆరోగ్య వివరాలను తెలుసుకొని వైద్యపరీక్షల నిమిత్తం 5వేల రూపాయల నగదుతో పాటు బలవర్ధకమైన పండ్లు అందించారు. మెరుగైన వైద్యం చేయించుకొని వైద్యుల సలహసూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని, అధైర్యపడవద్దని మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టి మండల నాయకులు, ఇమ్రాన్, షబ్బీర్‌అలీ, తదితరులు ఆయన వెంట ఉన్నారు.



## మొక్కు చెల్లించుకున్న కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా



__తల్లాడ, డిసెంబర్ 11, ప్రభాతవార్త__ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అసెంబ్లికి ఎంపికైతే ఆలయంలో 100 కొబ్బరికాయలు కొడతానని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ మొక్కుకున్నారు. అయితే ఫలితాలు రావడంతో రాగమయి విజయం సాధించడంతో సోమవారం ఏన్కూరు మండలంలోని గార్లఒడ్డు గ్రామంలో గల శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో తన మిత్రులు కటికి కిరణ్‌కుమార్, తాటినరసింహారావు, షేక్ జమాల్‌లతో కలిసి వెళ్ళి 108 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

## బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



__తల్లాడ, డిసెంబర్ 11, ప్రభాతవార్త__ బాల్య వివాహలు చేసుకోవడం చట్ట విరుద్ధమని తల్లాడ ఎస్సై పి. సురేష్ అన్నారు. మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో సోమవారం రాత్రి పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలు, పేకాట, కోడి పందాలు తదితర చట్టవిరుద్ధ కార్యక్రమాలతో పాటు హెల్మెట్, సీసీ



కెమెరాల ఆవశ్యకతపై సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ ప్రజలు మూఢ నమ్మకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని కోరారు. తెలిసీ తెలియని వయసులో వివాహలు చేసి తప్పులు చేయవద్దని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాగంటి కృష్ణయ్య, ఎఎస్సై, కానిస్టేబుల్ బాలాజి, చిత్తలూరి రమేష్, ఎముకపాటి దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి

__గార్ల, డిసెంబర్11 ప్రభాతవార్త:__ మండల కేంద్రంలో నేడు నిర్వహించతల పెట్టిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరంకనకయ్య విజయోత్సవ ర్యాలీలో అత్యధిక సంఖ్యలో మండలనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రేస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. నవంబర్30న జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గం నుండి నియోజకవర్గ ప్రజలు ఆశ్వీర్వదించి అత్యధిక మెజార్టితో కాంగ్రేస్‌పార్టి అభ్యర్థిగా కోరం కనకయ్య గెలిపించారని, ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా మంగళవారం గార్ల మండలానికి రానున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మద్యాహ్నాం 2గంటలకు మండల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షసమావేశంలో పాల్గొంటారని పెర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని పురవీధుల గుండా భారి విజయోత్సవ ర్యాలీ నిర్వహించబడునని పార్టి మండల సీనియర్‌నాయకులు, జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, సొసైటిచైర్మన్, డైరక్టర్లు, వార్డుసభ్యులు, మహిళానాయకురాలు, మైనార్టిసెల్ నాయకులు, ఎన్‌ఎస్‌యుఐ, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




## నీలాద్రీశ్వర ఆలయంలో ఎమ్మెల్యే మట్టా దంపతుల పూజలు



__పెనుబల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త__ కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని శ్రీ నీలాద్రీశ్వర ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దంపతులు స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం భక్తులో కలిసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆలయానికి తొలిసారి వచ్చిన ఎమ్మెల్యే మట్టా దంపతులకు నీలాద్రి ఆలయ ఈఓ, ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికి, ఘనంగా శాలువాలతో సన్మానించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పూజా కార్యక్రమంలో మట్టా దంపతులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తూ తూ మంత్రంగా సాగిన సర్వసభ్య సమావేశం



__కల్లూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త__ కల్లూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిపి బీరవల్లి రఘు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సర్వ సభ్య సమావేశం తూ తూ మంత్రంగా సాగింది. ఈ సమావేశంలో పలు శాఖలపై సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పూర్తి స్థాయిలో హాజరు కాకపోవడం పట్ల సమావేశం అసంతృప్తిని మిగిల్చింది. సమావేశంలో అర్హులందరికీ రేషన్‌కార్డులు అందించాలని సభ్యులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ రవికుమార్‌లతో పాటు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే సండ్ర

__సత్తుపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :__ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఇటీవల కాలుజారి కిందపడి హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్న ఆయనను సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం వెళ్లి పరామర్శించారు. ఇటీవల కేసీఆర్ తన ఇంట్లో కాలుజారి కింద పడటంతో పక్కటెముక విరిగి హైదరాబాదు యశోద హాస్పిటల్‌లో సర్జరీ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోల్కోవాలని దేవుడిని ప్రార్థించారు.






# అధిక ధరలకు మద్యం విక్రయాలు

## -బెల్ట్ షాపుల్లో ఏరులై పారుతున్న మద్యం-పట్టించుకోని ఎక్సైజ్ శాఖ

## - 5 వైన్ షాపులు గాను 3 కౌంటర్‌లలో మద్యం అమ్మకాలు

**తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :**

గత ప్రభుత్వంలో వైన్ షాపులను దక్కించుకున్న యాజమాన్లు ప్రస్తుత ప్రభుత్వ నిబందనలను పట్టించుకోకుండా ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ శరలకు మద్యంని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మద్యం షాప్ వద్ద ముందు కౌంటర్‌లో ఒక రేటు వెనక కౌంటర్‌లో ఒక రేటు అమ్ముతూ మందుబాబులు జేబులకు బిల్లు పెడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ ధరల కంటే మద్యాన్ని ఎక్కువ ధరకి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం చెబుతున్న అవి ఏమి పట్టించుకోకుండా బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యం సప్లై చేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు వద్ద మద్యాన్ని కొనుగోలు చేస్తున్న



ప్రజలు అధిక ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ కూలీలు భవన నిర్మాణ కార్మికులుఆటో కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం దాకా కాయ కష్టం చేసుకుని సంపాధించుకున్న డబ్బులను కుటుంబ అవసరాలకు తీర్చలేకపోతున్నారు. ఎక్కువ డబ్బులు మద్యానికి ఖర్చు కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొత్త ప్రభుత్వం బెల్ట్ షాపులపై ఉక్కు పాదం మోపుతానని చెప్తుంది. మద్యం యజమానులు విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యాన్ని ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రజల వద్ద నుంచి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని పలు పార్టీ నాయకులు, ప్రజా సంఘాలుకోరుతున్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం దొరకడంతో చదువుకునే యువత కూడా మద్యానికి బానిసై గ్రామాల్లో ఘర్షణలకు దిగుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అదికారులు దాడులు నిర్వహించి బెల్ట్ షాపుల మద్యం విక్రయాలకు బ్రెక్ వేయాలని కోరుతున్నారు.

## ఉత్తరేశ్వరస్వామి దేవాలయంలో లక్ష బిల్వార్చన



**నేలకొండపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

కార్తీక మాసశివరాత్రిని పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని శ్రీపార్వతి సమేత ఉత్తరేశ్వరస్వామి దేవాలయం నందు స్దానిక బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, లక్ష బిల్వార్చన, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి తెలిపారు.

## ఊట్కూరు గాదెపాడు ఆర్టీసీ బస్ సర్వీసులను తక్షణమే కొనసాగించండి



**కామేపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ఊట్కూరు గాదెపాడు బస్ సర్వీసులను ఖమ్మం డిపో ఆర్టీసీ అధికారులు తక్షణమే కొనసాగించాలని ఊట్కూరు సర్పంచ్ కొడెం సులోచన,తాళ్ల గూడెం సర్పంచ్ లకావత్ సునీత తదితరులు కోరారు.ఈ మేరకు ఎంపీడీవో కుడుముల విజయ భాస్కర్ రెడ్డికి సోమవారం విన్నవించారు.సమస్యను ఆర్టీసీ డిపో అధికారులకు సత్వరమే విన్నవించి బస్ సర్వీసులను కొనసాగించాలని కోరారు.సర్వీసుల రద్దుతో ప్రయాణికులు, మండల ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు.గత 7వారాలుగా బస్ సర్వీసులు రాకపోవడంతో ప్రయాణీకులు, వ్యాపారులు, విద్యార్థులు, ప్రజలు, అధికారులు, ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తక్షణమే ఆర్టీసీ అధికారులు స్పందించి నిలిపివేసిన బస్ సర్వీసులను కొనసాగించి అవస్థలను నివారించాలని డిమాండ్ చేశారు. దీంతో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి స్పందించి సమస్యను ఖమ్మం డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## మంత్రి సీతక్కను కలిసిన బట్టు వెంకన్న



**కామేపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, శిశు సంక్షేమ, రూరల్ వాటర్ సప్లై అండ్ డెవలప్ మెంట్ మంత్రి ధనసరి సీతక్కకు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ,ప్రజా కవి బట్టు వెంకన్న సోమవారం పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్ బేగంపేటలలో గిరిజన, హరిజన, బాలబాలికలకు హాస్టల్ భవనం వెంటనే నిర్మించాలని కోరారు ఆకతాయిల వేదింపులకు తాళలేక ఇటు తల్లిదండ్రులకు చెప్పలేక చదువును మధ్యలో మానేయలేక బాలబాలికలు ఎన్నో అవస్థల గురవుతున్నారని గత ప్రభుత్వంలో ఎన్నో దరఖాస్తులు చేసుకున్న పట్టించుకోలేదని తెలియజేశారు. ఆయా సమస్యలను ఆలకించిన మంత్రి సీతక్క గిరిజన హరిజన పిల్లలకు హాస్టల్ వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారని వెంకన్న తెలిపారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన మేకల మల్లిబాబు



**కామేపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తొలిసారిగా ఖమ్మం వచ్చిన సందర్భంగా వారి స్వగృహం లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ సోమవారం కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పొంగులేటి శీనన్న గత ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేసి అనుకున్నట్లుగా బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడం జరిగిందని, ప్రజల గుండెలలో నిలిచిపోయిన ప్రజా హృదయనేత శీనన్నకు కీలకమైన బాధ్యతతో కూడిన శాఖలు రావడం చాలా ఆనందంగా ఉందని, జిల్లా వ్యాప్తంగా యాదవ కురుమలు, బడుగు బలహీన వర్గాల వారు, గత ప్రభుత్వ హయాంలో నిరంకుశ విధానాల వల్ల మోసపోయిన వారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గెలుపుతో భరోసాతో ఉన్నారని, పొంగులేటి అభిమానులు కార్యకర్తలు చాలా సంతోషంగా ఉన్నారని హర్షం ప్రకటించారు.ఓటిమిపాలైన వారు ఆవేశంతో రెచ్చగొట్టే విధంగా కార్యక్రమాలు చేసే అవకాశం ఉందని, అందరూ సంయమనం పాటించాలని, అక్కడికి వచ్చిన సందర్శకులకు శీనన్న సూచించారని మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్,ఖమ్మం నగరంకు చెందిన ప్రముఖ డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు, కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా వనభోజన మహోత్సవం



**నేలకొండపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నేలకొండపల్లి సమీపంలోని బౌద్దస్థూపం (బౌద్ధక్షేత్రం) ఆవరణలో వనభోజన మహోత్సవం విజయవంతంగా నిర్వహించారు. ఈ వనభోజన మహోత్సవంలో దాదాపు 600 మంది భక్తరామదాసు సర్వీస్ సొసైటీ



సభ్యులు కుటుంబ సమేతంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరు కల్సి సహపంక్తి వనభోజనాలు చేసారు. ఈ సందర్భంగా పురుషులకు, మహిళలకు వేర్వేరుగా ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందచేసారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు మాట్లాడుతూ భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ద్వార మరింతగా సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. కుల,మతాలకు అతీతంగా భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సభ్యులు కుటుంబ సమేతంగా వనభోజనాలు చేయడం ఎంతో ఆనందదాయకమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, కార్యదర్శి యలమద్ది లెనిన్, కోశాధికారి తెల్లగొర్ల చిన్న లింగస్వామి, సభ్యులు పచ్చా తిరపతయ్య, గెల్లా జగన్‌మోహన్‌రావు, మానుకొండ దుర్గారావు, పొన్నగాని శ్రీనివాసరావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, చారి, భవనాసి దుర్గారావు పాల్గొన్నారు.

## కుష్టు రహిత సమాజం కోసం కృషి చేయండి



**నేలకొండపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

కుష్టు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్టేట్ శాంపిల్ సర్వే కమ్ అసిస్టెట్ యూనిట్ నల్లకుంట డిప్యూటి పిఎంవో సకలరెడ్డివెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి పిహెచ్‌సిని స్టేట్ శాంపిల సర్వే కమ్ అసిస్టెట్ యూనిట్ నల్లకుంట వైద్య బృందం సందర్శించారు. కుష్టు వ్యాధికి సంభందించిన రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణ కోసం చేపట్టాల్సిన చర్యలను గురించి వారు వైద్య సిబ్బందికి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బృందం సభ్యులు లక్కిరెడ్డి, నర్సింహరెడ్డి, లూర్దుమాగ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ, డిఎల్‌ఎఫ్ డిప్యూటి పిఎంవో సంధ్య, నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రవణ్‌కుమార్, పల్లె దవాఖాన డాక్టర్ నిరోషా, హెచ్‌ఇవో, పిహెచ్‌ఎన్, హెచ్‌ఏఎస్, ఆశలు పాల్గొన్నారు.

# 'ఇందిరమ్మ డైరీ'తో మహిళా సాధికారతపై దృష్టి

-ఆర్గానిక్‌హబ్‌గా మధిర అభివృద్ధి
-మధిర నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక
-ఐకెపి అధికారులు, అఖిలపక్ష నాయకులతో వేర్వేరు భేటీలు
- మధిర ప్రజలకు ధన్యవాదాలు



**మధిర, డిసెంబర్11ప్రభాతవార్త**

మహిళా సాధికారతే లక్ష్యంగా నియోజకవర్గంలో 2013లో ప్రారంభానికి ప్రతిపాదనలు చేసిన 'ఇందిరమ్మడైరీ' ప్రాజెక్టును తిరిగి ప్రారంభించేదిశగా చర్యలుచేపడుతున్నట్లు డిప్యూటీ సిఎం మల్లుభట్టివిక్రమార్క తెలిపారు. సోమవారం తన క్యాంపుకార్యాలయంలో డిఆర్‌డిఓ పిడి విద్యాచందనతో పాటు,ఐకెపి అధికారులతో ఆయన సమీక్షసమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సొసైటీలో నియోజకవర్గ పరిధి లోని డ్వాక్రా సంఘాల మహిళలు 53 వేల మంది సభ్యులుగా ఇందిరమ్మ డైరీ ఇండస్ట్రీయల్ కో-ఆపరేటివ్‌సొసైటీని ఏర్పాటుచేసి పరిశ్రమ ఏర్పాటుకు గాను బోనకల్ మండల కేంద్రంలో భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ఈప్రాజెక్టును కాగితాలకే పరిమితం చేసిందన్నారు. ఈప్రాజెక్టును తిరిగి ప్రారంభించడం జరుగుతుందని, తద్వారా ఈప్రాంతం పాడిపరిశ్రమతో పాటు అనుబంధ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేదిగా మారనున్నదన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంభన చేకూరడం ద్వారా ఆయా కుటుంబాల్లో ఆర్థిక భరోసాతో అసమానతలు దూరమవడం జరుగుతుందన్నారు. వ్యవసాయాధారిత ప్రాంతంగా ఉన్న మధిరలో ఈప్రాజెక్టు పూర్తయితే నిత్యం 4లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుందన్నారు. మండలాన్ని నాలుగు బ్లాక్‌లుగా విభజించి గడ్డికటింగ్ యంత్రాలు, దాణమిక్సింగ్ యూనిట్లను నిరుద్యోగయువతకు రుణాలను మంజూరు చేయించడం ద్వారా సమకూర్చడం జరుగుతు ందన్నారు. తద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా గ్రామీణ నిరుద్యోగితను దూరం చేసేందుకు దోహదపడుతుందన్నారు. ఈప్రాజెక్టు రూపకల్పనలో బాగంగా త్వరితగతిన పనులను వేగవంతం చేసేందుకు ప్రత్యేకాధికారిని నియమించి వారం వారం దీనిపురోగతిపై సమీక్షించడం జరుగుతుందన్నారు. అలాగే బిఆర్‌ఎస్ ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం తిరిగి ప్రోత్సహిస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు కూడా సేంద్రీయ వ్యవసాయంపై మక్కువ చూపుతు న్నారన్న ఆయన మధిర నియోజ కవర్గంలో ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్స హించేవిధంగా వ్యవసాయరంగ నిపుణులను పిలిపించి లాభసాటిపంటలపై రైతులకు అవగాహన కల్పించనుననట్లు భట్టితెలిపారు. పండించిన పంటకు పెట్టినపెట్టుబడికి మించి లాభాలు వచ్చేవిధంగా మార్కెటింగ్‌ను కల్పించే దిశగా ప్రాజెక్టు రూపకల్పన చేయనున్నట్లు డిప్యూటీ సిఎం తెలిపారు.

**మధిర సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి :**

మధిర నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేకంగా ఐదేళ్ళ ప్రణాళికతో ముందుకు సాగనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు.తన క్యాంపు కార్యాలయంలో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డి రామనాథం, మల్లాది హనుమంతరావు, సిపిఐ జిల్లా నాయకుడు బెజవాడ రవిబాబుతో పాటు నియోజకవర్గ, అర్బన్ నాయకులతో ఆయన సమావేశ మయ్యారు. మధిర సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు చేయాలని కోరిన ఆయన మధిర నియోజకవర్గ అభివృద్ధికి గాను మేధావులు, అన్ని రంగాల నిపుణులు,ఇతరుల సూచనలు సలహాలను స్వీకరిస్తామన్నారు. తాను ఇచ్చిన ఎన్నికల హామీలతో పాటు ఇతర అంశాలపై దృష్టి సారించి ఐదేళ్ళకాలంలో చేపట్టేందుకు వీలుగా ప్రణాళికను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు గాను అఖిలపక్ష సమావే శాన్ని ఏర్పాటుచేయనున్నామని, దీనికి బిఆర్‌ఎస్ పార్టీని కూడా ఆహ్వానిస్తామన్నారు. పార్టీలకు అతీతంగా ఎవరైనా వారి సలహాలను సూచనలు చేయవచ్చునన్నారు. అలాగే తన క్యాంపు కార్యాలయంకు వచ్చి ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవచ్చునన్నారు. నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరికి ప్రజలెన్ను కున్న ప్రజా ప్రజాప్రతినిధిగా బాద్యతతో పనిచేసేం దుకు సిద్ధ ంగా ఉన్నా మన్నారు. నియోజకవర్గ ప్రజలు తనను వారి అమూల్యమైన ఓటుతో అత్యధిక మెజారి టీతో గెలిపించినందుకు నేను రాష్ట్రానికి డిప్యూటీసిఎంని అయ్యాయని,ప్రజలు తనను ఆశీర్వదించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:**

అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు, ప్రజాదర్బార్ కార్యక్రమం, పెండింగ్ ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్‌లతో సమీక్షించారు. బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలని, నిర్లక్షనయం వహిస్తే చర్యలు తప్పవని, బయోమెట్రిక్ వేయకపోతే గైర్హాజరుగా పరిగణించి వేతనం నిలుపుదల చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతీ సోమవారం నిర్వహించనున్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి జిల్లా అధికారులు మాత్రమే హాజరుకావాలని, అధికారులు హాజరుకాలేని రోజుల్లో తదుపరి అధికారిని పంపాలని అన్నారు. సోమవారం ఎలాంటి సెలవులకు అనుమతి లేదని అన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు





హాజరుకాలేని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఏవోకు సూచించారు. భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు వైకుంఠ ఏకాదశి ముక్కోటి మహోత్సవాల సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నామని, అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ నివేదికలతో హాజరుకావాలని అన్నారు. సమావేశంలో డీఆర్‌వో రవీంద్రనాథ్, జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కనకదుర్గమ్మను దర్శించుకున్న పొంగులేటి దంపతులు

**ఖమ్మం, ప్రభాతవార్త**



బెజవాడ కనకదుర్గమ్మ తల్లిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధురి దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేకపూజలు చే శారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయు రారోగ్యాలతో, సుఖ ంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. తొలుత ఆలయ కమిటీ బాధ్యులు మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం పలికారు. శాలువా, మెమోంటోను అందజేసి మంత్రి పొంగులేటిని ఆలయ మర్యాదలతో సత్కరించారు. వీరి వెంట సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు కూడా ఉన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చని మాజీ సీఎంపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

-మాజీ సీఎం కేసీఆర్,మాజీ మంత్రి హరీష్‌రావులపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో భద్రాచలంలో పర్యటించి ఇచ్చిన హామీలు నెరవేర్చని మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుపై, తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక హామీలు ఇచ్చి భద్రాచలం వాసులను మోసం చేసిన తన్నీరు హరీష్‌రావులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భద్రాచలం వాసి పూనెం ప్రదీప్‌కుమార్ సోమవారం భద్రాలం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భద్రాచలం శాసనసభ నియోజకవర్గంలోని భద్రాచలం పట్టణానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రి హోదాలో 2016వ సంవత్సరంలో వచ్చి రామాలయ అభివృద్ధికి రూ.100 కోట్లు, అదేవిధంగా 2022వ సంవత్సరం జూన్ 17వ తేదీన వరదల సమయంలో భద్రాచలంలో ప్రాంతం గోదావరి ముంపుకు గురికాకుండా కరకట్టల నిర్మాణం కోసం ముంపు కాలనీల పునరావాసం కోసం రూ.1000 కోట్లు తక్షణమే ఇస్తామని, వరద ముంపు నుండి భద్రాచలం రామాలయాన్ని, ఈ ప్రాంత ప్రజలను కాపాడుతానని ఇచ్చిన హామీ నెరవేర్చకుండా మోసం చేశాడని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమ సమయంలో భద్రాచలంలో పర్యటించిన ప్రస్తుత సిద్ధిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే భద్రాచలం జిల్లా కేంద్రంగా చేస్తామని, ఇతర అనేక హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఈ ప్రాంత గిరిజన, గిరిజనేతరులను అవమానపరిచారని అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా డిసెంబర్ 12, 2014లో హైద్రాబాద్‌లో జరిగిన గిరిజన దస్సులో అప్పటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతి పేద గిరిజన కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వడం జరుగుతుందని, 12 శాతం రిజర్వేషన్‌లను గిరిజనులకు అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మా ఆదివాసీ బిడ్డలను, ఆదివాసీనైన నన్ను, మా సమాజాన్ని అవమానపరిచాడని ఆవేదన చెందారు. భద్రాచలం ప్రాంత గిరిజన, గిరిజనేతర ప్రజలను, శ్రీసీతారామచంద్రస్వామి వారిని మోసం చేసి ఇచ్చిన హామీలను నెరవేర్చని వీరిపై తక్షణమే అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.